జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 22 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 226 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:01 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

### ఎన్నుకున్న జపాన్ పార్లమెంట్

టోక్యో,అక్టోబర్21(ప్రజాజ్యోతి): జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్

మిగతా1 2లో..

## అడ్డూఅదుపులేని బంగారం ధరలు

### తులం ధర మరో మూడువేలు పెరుగుదల

హైదరాబాద్,అక్టోబర్21(ప్రజాజ్యోతి): దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు

మిగతా 2లో..



# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

### ఆయోధ్యలో రామాలయం తరువాత రెండో దీపావళి

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన

న్యూఢిల్లీ,అక్టోబర్21(ప్రజాజ్యోతి): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ.

మిగతా 2లో..

# పోలీస్ అంటేనే సమాజానికి నమ్మకం, భరోసా

- విధి నిర్వహణలో ఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరులకు సీఎం రేవంత్ నివాళి





హైదరాబాద్,అక్టోబర్21: పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం

మిగతా 2లో..

## ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

- అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం
- రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపిస్తాం
- బాధిత కుటుంబానికి డీజీపీ పరామర్శ
- ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ
- గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు
- రియాజ్ మృతిపై సీపీ సాయిచైతన్య

నిజామాబాద్,అక్టోబర్21(ప్రజాజ్యోతి): ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన

మిగతా 2లో..

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

### బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్

- కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్
- దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం
- జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్
- ముగిసిన ఉప ఎన్నిక నామినేషన్ల పర్వం





హైదరాబాద్,అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరి రోజుల పెద్ద

మిగతా 2లో..



## పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన పొంగులేటి

ఖమ్మం,అక్టోబర్21(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభయ్యాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ నోట్గి÷ చేసింది. ఈ నెల 24న నల్గొండ జిల్లాలో పలు సీసీఐ కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీం నెంబర్ 18005995779 ఏర్పాటు చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం కోసం స్టార్ కాంపెయినర్లు

### 40మంది పేర్లు విడుదల చేసిన బీఆర్ఎస్ జాబితాలో మాజీ సీఎం కేసీఆర్ పేరు

హైదరాబాద్, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్

మిగతా 12లో..

# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో?

### దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా?

### ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కేటీఆర్

### ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



హైదరాబాద్,అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం

మిగతా 2లో..

## పార్టీ ఫిరాయించి వచ్చినోడికి ప్రాధాన్యతా?

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం



జగిత్యాల,అక్టోబర్21(ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా..? అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించినోడికి ఇప్పటికీ సభ్యత్వం లేదంటూ పరోక్షంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఏంటో అర్థం కావడం లేదు.. పార్టీ ఫిరాయించినోడు చెప్తేనే పనులు చేస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు. మొదటి నుంచి ఉన్న వారిని పట్టించుకోరా..? ఆవేదన చెందారు. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీధర్ బాబు తన మానసిక క్షోభకు కారణమని

మిగతా 2లో..

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

### ఈనెల 25తో ముగియనున్న సర్వే

హైదరాబాద్,అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్- 2047' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ

మిగతా 12లో..

# సంపాదకీయం

## గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !

హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఏపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగిమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉ ంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్ని సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు.

అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఏపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఏపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

మొదటిపేజీ తరువాయి..

మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు.



# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో?

మొదటిపేజీ తరువాయి..

పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖనల్లో మందు గోళీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

మొదటిపేజీ తరువాయి..

పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# పోలీస్ అంటేనే సమాజానికి నమ్మకం, భరోసా

మొదటిపేజీ తరువాయి..

పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.

## ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది.

ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది.

# తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచికి ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ- జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్-జపాన్‌ల ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తకైచితో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల విషయంలో ఇరుదేశాల బంధాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# పార్టీ ఫిరాయించి వచ్చినోడికి ప్రాధాన్యతా?

మొదటిపేజీ తరువాయి..

జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మేకలా బలిచ్చారని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని.. ఇకనుంచి కార్యకర్తలను కాపాడుకోవడమే తన పని అని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్?లో ఉన్న వారిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రయారిటీ ఇస్తూ, మొదటి నుంచి ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. సంజయ్?కి.. పదేళు దోచుకున్న అనుభవం ఉందని ఆయన మాటలే వింటారా..?' అంటూ్గ ÷ర్ అయ్యారు. తాము వలసదారులం కాదంటూ తాజాగా పార్టీలోకి చేరి పదవులనుభవిస్తున్న వారిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చురకలు అంటించారు. మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి అడ్డుకోకపోతే ఆ రోజే కథ వేరుండేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో మేం కౌలుదారులం కాదు.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా కింద పోరాడుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీలో నిజమైన కార్యకర్తలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులకు బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీల్లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణ స్టేట్ ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ ను సన్మానించిన న్యాయవాదులు



**ఖానాపూర్ అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ న్యాయవాదుల సంఘ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఇటీవల తెలంగాణ స్టేట్ అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా ఖానాపూర్ న్యాయవాదులు షబ్బీర్ పాషా ఖదీర్ అశోక్ తదితరులు సన్మానించారు.

## నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయ సందర్శన

- జిల్లా పోలీసు అధికారులకు దిశానిర్దేశం

మల్టీ జోన్- ఐజీ శ్రీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి





**నిర్మల్, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని మల్టీ జోన్- ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలని, కలిసి జిల్లా లోని శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమై, అడిషనల్ ఎస్పీలకు, ఏ ఎస్పీ లకు,ఇన్స్పెక్టర్లకు వివిధ అంశాలపై దిశానిర్దేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ టాలెంట్ టెస్ట్‌లో మస్కాపూర్ విద్యార్థి షైక్ అయాన్ విజయం



**ఖానాపూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** అల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అల్ఫోర్స్ టాలెంట్ టెస్ట్ 2025 లో ఖానాపూర్ మండలంలోని జడ్.పి.ఎస్.ఎస్ మస్కాపూర్ పాఠశాల 10వ తరగతి విద్యార్థి షైక్ అయాన్ స్కాలర్షిప్ ఎంపికలో విజయం సాధించాడు. ఈ పోటీ పరీక్షలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా నిర్మల్ జిల్లాలో మొత్తం అభ్యర్థులలో ఒక్కడే విద్యార్థి షైక్ అయాన్ ఎంపిక కావడం గర్వకారణం నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో మొత్తం ముగ్గురే విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారు. గణిత ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్, ఫరాజ్, జన్నీరాణిల ప్రోత్సాహంతో ఈ స్కాలర్షిప్ విజయాన్ని సాధించానని విద్యార్థి తెలిపాడు. నిజామాబాద్ నుంచి ఇద్దరు, నిర్మల్ నుంచి ఒక్క విద్యార్థి షైక్ అయాన్ (జడ్.పి.ఎస్.ఎస్ మస్కాపూర్) ఎంపిక కావడం విశేషం.

## శ్రీ గోదా శ్రీ కృష్ణ నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమాలు

- శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చే ప్రారంభోత్సవం



**ఖానాపూర్ అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్లో పండితులు వద్ధిపర్తి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 23 నుండి 26 వరకు జరుగ నున్న కార్యక్రమానికి మండల తహసిల్దార్ సుజాత ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్‌తో పాటు తదితరులను ఆహ్వానించారు శ్రీ ఉదయ వేదాంత శ్రీమాన్ ఎస్వీకే శ్రీనివాస రాఘవాచార్య స్వామి టీటీడీ ఆచార్య పురుషుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటరమణా చార్యులు తెలిపారు అయితే 25న చిన్న జీయర్ స్వామిని ఆహ్వానించిన మేరకు 26న జరగవే ఆలయ ప్రారంభోత్సవ శ్రీ గోదా రంగనాథ కళ్యాణం కార్యక్రమం స్వామి కర కమలములచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందులో అల్లాడి వెంకటేశ్వర్లు కొత్తపల్లి సురేష్ గుగ్గిళ్ల ఎల్లయ్య తదితరులు పలువురుని ఆహ్వానించిన వాళ్లలో ఉన్నారు.

## శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో సన్మానం




**జన్నారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్ ను రోటి గూడ శివశక్తి సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో, అక్కడ మరణించిన కార్మికుల మృతదేహాలను వారి కుటుంబాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించిన పాలాజీ శ్రీనివాసును సన్మానం చేయడం సంతోషంగా ఉందని సంస్థ సభ్యులు తెలిపారు. గల్ఫ్ కార్మికుల కోసం నిస్వార్ధంగా, మానవతా దృక్పథంతో ఇలాగే సేవలు చేస్తున్న శ్రీనివాస్,తను ఈ సేవలను ఇలాగే కొనసాగించాలని శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ అడ్మిన్ సేపూరి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# ఖానాపూర్ సర్కిల్ నక్సల్స్ ఘతకానికి అమరులైన 19 మంది పోలీసులకు ఘన నివాళి

- రెండు నిమిషాల మౌనం - వృత్తిలో త్యాగాలు ఆదర్శం
- సంస్కరణ దినోత్సవంలో సిఐ అజయ్ కుమార్ వెల్లడి





**ఖానాపూర్ అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఏటా అక్టోబర్ 21 పోలీసుల త్యాగాల దినోత్సవంగా నిర్వహించుకునే సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ సర్కిల్లో సిఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల సంస్కరణ దినోత్సవంలో ఈ సర్కిల్ పరిధిలో అమరులైన 19 మంది పోలీసులకు ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనంతో శ్రద్ధాంజలి ఘటించారు ప్రభుత్వ ఉద్యోగాల్లో అత్యంత కీలకం తో పాటు కఠినమైన వృత్తిపరంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా శాంతి భద్రతలనుకాపాడే పోలీస్ వృత్తి కీలకమైందని సిఐ అజయ్ కుమార్ అన్నారు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల పరిరక్షణ కాకుండా నేరాలు ఘోరాలతో పాటు గత మూడు దశాబ్దాల క్రితం సంఘ విద్రోహ శక్తుల యుద్ధంలో నువ్వా నేనా అనే విధంగా పోరాడిన స్ఫూర్తి పోలీసులది అన్నారు. వృత్తి దైవంగా పాటించి భారతదేశంలోనే సంచనాత్మక సంఘటనలు అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇప్పటి నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ పోలీస్ అమరుల త్యాగాలకు పేరు గాంచిందని అన్నారు 1987 కడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొట్టమొదటి అల్లం పెల్లి అడవుల ఎన్కౌంటర్ (ఎదురుకాల్పు)లలో 7గురు పోలీసులు నక్సల్స్ చేతులలో అమరులు కాగా రెండేళ్ల అవధిలోని 1989 ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగపూర్ రాజుర అడవి ప్రాంతంలోని రోడ్డున పోలీసుల జీబు పేల్చి (బాంబులతో బ్లాస్టింగ్) 10మందిను పొట్టన పెట్టుకున్న సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది అలాగే 10 ఏళ్ల విరామం తదుపరి 1999లో ఓ సంఘటన దృశ్య అప్పటి ఎస్సై మల్లేష్ తిరిగి వస్తున్నా పోలీస్ జీబును గమనించి ఖానాపూర్ పట్టణ సమీపంలోని తర్లపాడు రోడ్డులో రిమోట్ కంట్రోల్ తో నక్సల్స్ జీబును పేల్చి ఎస్సై తో సహా డ్రైవర్ను పొట్టన పెట్టుకున్న సంఘటనతో 19 పోలీసులు ఈ సర్కిల్ వాల్లె అమరులు కావడం దురదృష్టకరమని అయినా చలించకుండా ప్రాణ త్యాగానికి సిద్ధపడి వృత్తి ధర్మాన్ని పాటిస్తున్న పోలీసులకు అమరుల స్ఫూర్తి ఆదర్శమని వృత్తిలో త్యాగని రతి నేటి పోలీసులకు పూర్తిగా నిలిచిందన్నారు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ అమర వీరుల స్మారక వారోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పోలీసులు సిబ్బంది అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి త్యాగాలను స్మరించుకున్నారు.

# దేశ సరిహద్దులో సైనికుడు -రాష్ట్ర భద్రతలో పోలీస్

- ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండేది పోలీసే - ప్రజల రక్షణలో అహర్నిశలు కృషి
- పోలీస్ అమరవీరుల త్యాగాలే మనకు స్ఫూర్తి - జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల







**నిర్మల్, అక్టోబర్ 21,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసు లు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించు కోలేము, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాము అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్





**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్‌తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్‌జివన్ జిఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ఎస్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



**జన్నారం, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రోజున దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా తెల్లవారు జాములోగా ఇళ్లలో పూజలు నిర్వహించి హారతులు తీసుకున్నారు. కొత్త బట్టలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వ్యాపార, వర్తక, వాణిజ్య దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు జరిపారు. ఇళ్లు, దుకాణాల ముంగిళ్లలో దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు.

## పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

- బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్
- మందమర్రిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్‌డే)





**మందమర్రి టౌన్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి :** శాంతి భద్రతల పరిర క్షణకై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ కొనియాడారు. మంచిర్యాల జిల్లా, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం (అక్టోబర్ 21)నాడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, సాయుధ పోలీసులు "శోక్ శస్త్ర" నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ. పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.దేశసరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు.విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పటాసులు పేల్చడం వలన కలిగే అనార్ధాలు!

**మంచిర్యాలరూరల్ అక్టోబర్ 21, ప్రజాజ్యోతి :** వివిధ పండుగలలో పటాసులు పేల్చడం వలన వాయు కాలుష్యం పెరుగుతుంది. క్రాకర్లలో ఉండే విషపూరిత రసాయనాలు, ముఖ్యంగా సల్ఫర్ డయాక్సైడ్ తో పాటుగా నైట్రోజన్ ఆక్సైడ్ వంటివి,గాలిలో కలిసిపోయి కాలుష్యాన్ని పెంచుతాయి. వీటి వలన సూక్ష్మ ధూళి కణాలు కూడా పెరిగి,శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు, కళ్ళ సమస్యలు తీవ్రమవుతాయి.

**క్రాకర్ల వల్ల కలిగే కాలుష్యం వాయు కాలుష్యం:** పటాసులు పేల్చినప్పుడు వివిధ రకాల విష వాయువులు మరియు కాలుష్య కారకాలను విడుదల చేయడం జరుగుతుంది, ఇవి ఆక్సిజన్‌ని కలుషితం చేస్తాయి.దీనివలన మనుషులు పీల్చే గాలి (ఆక్సిజన్)తో వివిధ రోగాల బారిన పడతారు. **సూక్ష్మ ధూళి కణాలు:** పటాకులు పేల్చడం వల్ల సూక్ష్మ ధూళి కణాల పి.ఎమ్ 2.5 సాంద్రత గాలిలో బాగా పెరుగుతుంది. హానికర **రసాయనాలు :** పాటసులలోని సల్ఫర్ డయాక్సైడ్ నైట్రోజన్ ఆక్సైడ్ వంటి హానికరమైన వాయువులు ఉంటాయి, ఇవి శ్వాసకోశ వ్యవస్థను దెబ్బతీస్తాయి.

**కాలుష్య కారకాల ప్రభావం :** ఈ కాలుష్యం వలన ఊపిరితిత్తుల వ్యాధులు, ఆస్తమా వంటి సమస్యలు తీవ్రమవుతాయి మరియు గుండె జబ్బులు ఉన్నవారికి కూడా ప్రమాదం కలుగుతుంది.

**పర్యావరణ ప్రభావం :** గాలిలో వేడి, కార్బన్ డయాక్సైడ్ మరియు ఇతర విష వాయువుల పెరుగుదల వలన గ్లోబల్ వార్మింగ్ కూడా పెరుగుతుంది.కాలుష్యాన్ని తగ్గించే మార్గాలు - గ్రీన్ క్రాకర్స్: పర్యావరణానికి తక్కువ హాని కలిగించే "గ్రీన్ క్రాకర్స్" వాడటం ద్వారా కాలుష్యాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఇవి తక్కువ రసాయనాలను ఉపయోగించి, పేలినప్పుడు నీటి ఆవిరిని విడుదల చేస్తాయి.

## 24 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులు

సీఐ, ఎస్ఐలను అభినందించిన సిపి అంబర్ కిషోర్ ఝా




**జన్నారం, అక్టోబర్21(ప్రజాజ్యోతి) :** మండలంలో జరిగిన హత్య కేసును 24 గంటల్లో పోలీసులు ఛేదించి,నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వివరాల్లోకి వెళ్తే జన్నారం మండలంలోని సేవాదాస్ నగర్ కు చెందిన జాదవ్ శంకర్ ను కొడుకు జాదవ్ నూర్సింగ్ ఈ నెల 18న రోకలి బండ తో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి కుమార్తె భూక్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 24 గంటల్లో నిందితున్ని పట్టుకొని తండ్రిని చంపడానికి పోయించిన రోకలి దుడ్డు ను స్వాధీనం చేసుకొని నిందితుడి జడ్జి ముందు ప్రవేశపెట్టగా జ్యూడిషియల్ రిమాండ్ విధించారు. ఒక్క రోజులోనే హత్య కేసును తేదించి నిందితున్ని పట్టుకొని జ్యూడిషియల్ రిమాండ్ పంపించిన లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష మరియు పోలీస్ సిబ్బందిని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అభినందించారు

# పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులు

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి



**నారాయపేట నియోజవర్గం ప్రతినిధి, అక్టోబర్21( ప్రజా జ్యోతి)** ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను దేశం ఎప్పటికీ మరువదని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. నేడు జరుపుకుంటున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ %-% "శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం అపారమైనది. వారి ధైర్యసాహసాలు, అంకితభావం నేటి తరం పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేసే ప్రతి పోలీసు సిబ్బంది పట్ల సమాజం కృతజ్ఞతతో ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు ఫౌండేషన్ తరపున సానుభూతి తెలియజేస్తూ, వారి సేవలకు గుర్తింపుగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోలీసు వ్యవస్థ సమాజ శాంతి స్థాపనలో కీలక భూమిక పోషిస్తోందని ఆయన ప్రశంసించారు.

# ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్






**గద్వాల అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు.మంగళవారం గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితనం, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సహజ ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని, గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్,చెక్ అప్ వంద శాతం పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు.ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపి,హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యూబర్క్లోసిస్, మధుమేహం,రక్తపోటు స్క్రీనింగ్ టెస్టులు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఔట్ పేషెంట్, మరియు ఇన్ పేషెంట్ రోగులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారికి మెరుగైన, సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని ఆయన సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలోని స్టెరిలైజేషన్ రూమ్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి,అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది అందిస్తున్న సేవల రోగులు సంతృప్తికరంగా ఉన్నాయని తమ భావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పుల్గర్‌చర్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించండి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామ పరిధిలోని1,2 సర్వే నెంబర్లు ఇతర వివిధ సర్వే నెంబర్లలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను రక్షించాలని గ్రామంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని వీపనగండ్ల తాసిల్దార్ వరలక్ష్మి కి పుల్గర్ చర్ల గ్రామంలోని ప్రజలు వినతి పత్రం అందజేశారు.గ్రామంలోని కొన్ని వర్గాలకు చెందినటువంటి వారు మాత్రమే ప్రభుత్వ భూములను తమ వారసత్వ హక్కుగా భావిస్తూ అనుభవిస్తున్నారు. అల్ప సంఖ్యాక వర్గాల వారు ఎక్కడో ఒకచోట కొద్దిగా ప్రభుత్వ భూమిని అనుభవిస్తుంటే రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ అధికారులను తమ ఆధీనంలోకి తెచ్చుకుని అల్ప సంఖ్యాక వర్గాల వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ భయపెట్టడం జరుగుతుందని వారు అన్నారు ఈ విషయంలో తగు చర్యలు తీసుకొని వారి నుండి అల్పసంఖ్యాక వర్గాల వారిని రక్షించాలని అలాగే మిగతా కులాల వారు అనుభవిస్తున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజలందరికీ సమాన హక్కుగా కల్పించాలని గ్రామంలోని ఉన్న ప్రజలు అన్నారు ఈ కార్యక్రమంలో జగదీష్ తిరుపతయ్య నాగరాజు కేశవులు బండారి సహదేవ్ వడ్డేమోని నరేష్ లక్ష్మి బాపనపల్లి నాగరాజ్ శశికాపూర్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కృషి
- విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు
- పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది
- ఘనంగా పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం
- సంస్మరణ దినోత్సవంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసుల త్యాగాలను వేలకట్టలేమని కలెక్టర్ బజార్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళి అర్పిస్తూ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలుసమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు స్థిరంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ఫలాలు సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. విపత్తులు, పండుగలు, ఎన్నికలు వంటి అన్ని సందర్భాలలో పోలీసులు ముందుండి సేవలు అందిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారని కలెక్టర్ తెలిపారు. పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు పోలీసు శాఖ ని అభినందించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ పోలీసులు ముందంజలో ఉంటారని తెలిపారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశ అభివృద్ధికి శాంతి, స్థిరత్వం, సామాజిక సమైక్యత అవసరమని, పోలీసు వ్యవస్థ వాటిని కాపాడేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తోందని అన్నారు.అమరవీరుల త్యాగాలు అమూల్యమని, వారి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ సిఐలు, ఎస్సైలు, పోలీసులు, వారి కుటుంబాలు అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## హపోలీస్ స్మారక దినం సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహిస్తూ నివాళులర్పించిన జోగులాంబ జోన్ 7 డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్: జిల్లా ఎస్పీడీ జానకి








**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 21.** పోలీస్ అమరవీరుల స్మారక దినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పోలీస్ ప్రధాన కార్యాలయం సమీపంలోని కవాతు మైదానంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ 7 డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ దేశంలో గత సంవత్సరం కాలంలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను చదివి వినిపించారు మనం దేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకుంటున్నాం. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిది. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ. పోలీసు శాఖలో సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు దేశానికి అందించిన అత్యున్నత సేవలకు చిహ్నం. వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా సాగుతోంది. ఈ రోజే కాదు ప్రతిదినం వారి సేవలను గుర్తుచేసుకుంటూ మనం మరింత నిబద్ధతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వారి గౌరవార్థం ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని కలిసి వారికి ధైర్యం చెప్పారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనమైన ర్యాలీ నిర్వహించి డిఐజి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ఓల్డ్ బస్టాండ్ క్లాక్ టవర్ చౌరస్తా రామ్ మందిర్ చౌరస్తా గ్రంథాలయం మీదుగా పరదేశి నాయుడు సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగించారు. పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించారు. అనంతరం అమరవీరులు అమర రహే జై జవాన్ జై పోలీస్ వంటి నినాదాలతో ర్యాలీ ముగిసింది. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్. అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం. ఎ.ఆర్. అదనపు ఎస్పీ సురేష్ కుమార్. జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం. మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి. డీఎస్పీలు వెంకటేశ్వర్లు.రమణారెడ్డి.మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత. ఎ.ఓ. రుక్మిణి భాయి. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఇన్స్పెక్టర్లు. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు.సబ్ ఇన్స్పెక్టర్లు.రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు. వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చండి మహా ప్రభో

- భూభారతి కార్యక్రమంలో గోపాలదిన్నె గ్రామానికి తాగు నీటి సమస్యను లేకుండా చూస్తా అని కలెక్టర్ హామీ
- ఐదు నెలలు గడుస్తున్న ఇంతవరకు పరిష్కారం చూపని వైనం
- అధికారుల మొండి వైఖరి, ప్రజా ప్రతినిధులకు ప్రజల సమస్యలు గాలికి వదిలేశారు - ఏఈలు అసలే పట్టించుకోవడం లేదు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 21:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాలదిన్నె, గ్రామానికి నీటి సమస్యను ఏ కలెక్టర్ వచ్చినా ఏ ఎమ్మెల్యే వచ్చినా ఎమ్మెల్సీలు వచ్చిన ఈ గ్రామానికి నీటి సమస్య తీర్చేనాయకుడే లేరు అంటున్నారు గ్రామ ప్రజలు.05-05-2025 రోజున గోపాలదీన్నే గ్రామంలో భూభారతి కార్యక్రమంలో గోపాలదిన్నె గ్రామ ప్రజలు మా గ్రామానికి ఎన్నో ఏళ్ల నుండి నిటి సమస్య ఉంది అని కలెక్టర్ కి చెప్పగా అట్టి సమస్యపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి కలెక్టర్ మాట్లాడుతూ, జములమ్మ రిజర్వాయి కాడ కొత్త వాటర్ ప్లాంట్ పడుతుంది అక్కడినుండి మీ గ్రామాలకు వాటర్ సమస్య తీరుతుంది అని తెలపడం జరిగింది. కలెక్టర్ చేపి నేటికి ఐదు నెలలు అవుతున్న ఇంతవరకు మాగ్రామానికి సమస్యతిరలేదు.జమ్ములమ్మ రిజర్వాయి దగ్గర వాటర్ ప్లాంట్ పడుతుందో లేదో కానీ ఈ వర్షాకాలంలో కూడా చిన్న గ్రామమైన వాటర్ సమస్య తీర్చలేక పోతున్నారు భగీరథ సంబంధించిన ఏ ఈలకు ఫోన్ చేస్తే రెస్పాన్సిబులిటీ లేదు. అధికారులకు, నాయకులకు ప్రజల సమస్యలు పట్టవా ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారా తర్వాత అవసరం లేదా. అంటే అవసరం లేదు అన్నట్టుగా ఉన్నారు. ఎందుకంటే ఓట్లు వచ్చినప్పుడు మాత్రం వచ్చి మేము అవి చేస్తాం ఇవి చేస్తాం అని పిట్ట మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలు గుర్తుకు రారు.ప్రజలు అయితే నాకు అధికార హోదానిచ్చినారని ఏ నాయకుడైన ఆలోచించే వారు ఉన్నారంటే లేరు అంటున్నారు ప్రజలు. అధికారహోదాను ఇచ్చిన తర్వాత మళ్ళీ గ్రామాలలో పర్యటించి వారి సమస్యలను తీర్చిన వాడే నిజమైన నాయకుడు అసలు నాయకులు గద్దెనెక్కిన తర్వాత గ్రామాల వైపు కూడా చూడని నాయకులు.ప్రజల సమస్యలు తీర్చలేనటువంటి నాయకులు గానీ అధికారులు గానీ ఉంటే ఏమిటి లేకుంటే ఏమిటి అంటున్న గ్రామా ప్రజలు.ఇప్పటికైనా నాయకులు,అధికారులు స్పందించి మా గ్రామానికి నీటి సమస్యను తీర్చాలని ప్రజలు ఆవేదన చెందుతూ వేడుకుంటున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్






**గద్వాల అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి)** గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే పాఠాలను శ్రద్ధగా విని,అర్థం చేసుకుని క్రమశిక్షణతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విద్యార్థులను ప్రేరేపించారు. మంగళవారం గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి,విద్యార్థులకు మానవ అభివృద్ధి సూచిక,స్థూల జాతీయోత్పత్తి, రాజ్యాంగ ప్రస్తావన, పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాలు, ఆదాయం, సమానత్వం వంటి సాంఘిక శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలను వివరంగా వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకుని సక్రమంగా చదవాలని సూచించారు.పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఫలితాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు.కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి,అన్ని కంప్యూటర్లు సక్రమంగా పనిచేయాలని, ఒక వారంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని,ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు.వంట కోసం తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు.వంటశాల పరిసరాలు,వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన బోధన,రుచికరమైన ఆహారం,వారి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రానికి చెందిన వడ్డె లింగమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ మండల నాయకుడు ముంత మల్లయ్యయాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పూల మాలవేసి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముంత శివ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల కేటాయింపు డ్రా అక్టోబర్ 27కు మార్పు

**గద్వాల అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మద్యం షాపుల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 23 వరకు పొడిగించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం షాపుల కేటాయింపు ఈనెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో జరగాల్సిన మద్యం షాపుల కేటాయింపు డ్రా ను 27వ తేదీకి పొడిగించినట్లు తెలిపారు.మద్యం షాప్ ల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న తమ దరఖాస్తులను ఈనెల 23వ,తేదీ వరకు అందజేయవచ్చు అని,27వ తేదీనాడు కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా ను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## పూలే విగ్రహ ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– ప్రభుత్వమే పూలే నిలువెత్తు కాంస్య విగ్రహం నెలకొల్పాలి**



**హసన్ పర్తి,అక్టోబర్–21 (ప్రజాజ్యోతి) :** కరీమాబాద్ ఉర్సు కేంద్రం లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, డిఎచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలేందర్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూః విద్యా వెలుగును అణగారిన వర్గాలకు అందించిన పూలే విగ్రహాన్ని పునరావృతంగా ధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఖండించారు. సభ్యసమాజం తలదించుకునే ఈ చర్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆరోపించారు. మహాత్మా పూలేకు గౌరవ సూచకంగా ప్రభుత్వం స్వయంగా నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర నాయకుడు కేడల ప్రసాద్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల రవికుమార్, బిఎల్ఎఫ్ జిల్లా నాయకుడు ఐతం నగేష్, బిసి సంఘాల నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## సర్వేయర్‌లకు నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హసన్‌పర్తి,అక్టోబర్–21(ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని భూసర్వే వ్యవస్థను మరింత పారదర్శకంగా, సాంకేతికంగా ముందుకు తీసుకువెళ్లే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముఖ్యమైన అడుగు వేసింది. ఆదివారం నగరంలోని శిల్పకళా వేదికలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేయర్‌లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వందలాది మంది అభ్యర్థులు పాల్గొన్నారు. తమ కృషి, ప్రతిభతో సర్వేయర్ పరీక్షలో విజయాలు సాధించిన యువతకు సీఎం స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామానికి చెందిన యువకుడు దోమల సందీప్ కుమార్ ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లైసెన్స్ సర్వేయర్ గా నియామక పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ : "రాష్ట్రంలో భూముల రికార్డులను డిజిటల్ విధానంలో భద్రపరచడం, వివాదాలను తగ్గించడం లక్ష్యంగా సర్వేయర్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. ప్రతి సర్వేయర్ ప్రజలకు న్యాయం చేసే విధంగా పారదర్శకతతో పనిచేయాలి" అని సూచించారు.

## నాగ పంచమి వేడుకల సన్నాహాలు

**– భక్తుల సౌకర్యం కోసం కాంగ్రెస్ నేతల సేవా కార్యక్రమం**



**హసన్‌పర్తి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :** నాగ పంచమి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు హసన్‌పర్తి గ్రామంలోని భోత్తలకుంట వద్ద ముళ్లపొదలను తొలగించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు ఐపిఎస్ కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి సంవత్సరం భక్తులు నాగ పంచమి సందర్భంగా ఈ ప్రదేశంలో పూజలు నిర్వహించే సందర్భంలో రోడ్డు మార్గంలో ఉన్న ముళ్లపొదల కారణంగా అసౌకర్యం ఎదుర్కొంటున్నారని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా ముందుకు వచ్చి వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ల మధు, పెద్దమ్మ సురేష్, బిగుళ్ల సురేష్, వీసం పాపిరెడ్డి, వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో సుమన వాణికి సన్మానం

**– బీఆర్ఎస్ నాయకుడు చాతల్ల వేణుగోపాల్**



**హసన్‌పర్తి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుమన వాణిని భారత రాష్ట్ర సమితి వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు చాతల్ల వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు సౌరం శరత్, కొయ్యడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం స్థల పరిశీలన డిపిఎం అనిల్



**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంతో పాటు మండలంలోని మైలారం పెరికేడు గ్రామాలలో మంగళవారం పీపిసి సెంటర్ల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందని డిపిఎం అనిల్ అన్నారు. మంగళవారం ఐబి ఏ పీ ఎం రాజు స్థానిక ఏపిఎం రవీందర్ సీసీలు స్వామి ,సమ్మయ్య లతో కలిసి స్థలాలను పరిశీలించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలకేంద్రాలనును సద్వినియోగం చేసుకోవాలని దళారులకు ధాన్యాన్ని అమ్మిమోసపోవద్దన్నారూ.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు

**సమాజ శాంతి భద్రతల కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు**



**హసన్‌పర్తి,అక్టోబర్–21(ప్రజాజ్యోతి) :** దేశం, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ అమరవీరుడు పెరుగు రవి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ –"సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులు దేశ గర్వకారణం. వారు చూపిన త్యాగమార్గం యువతకు, పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం. పోలీసు శాఖ సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. అన్వర్, కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, చాందరాజు సంతోష్, మల్లాడి తిరుపతి రెడ్డి, వీరబోయిన రవి, బైరి సునీల్, లింగారెడ్డి, రావుల శ్రీకాంత్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సిఐ చేరాలు, ఎస్సై రవి సిబ్బందితో కలిసి కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా పోలీస్ స్మృతి దినోత్సవం

**పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే నాయిని, నాగరాజు**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నేడు పోలీస్ స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారద, వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించగా, అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పోలీస్ హెడ్‌క్వార్టర్ నుంచి అశోక జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు, పోలీస్ ఉన్నతాధికారులు, అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల షెల్టర్‌గా దౌలత్ నగర్ గ్రామ పల్లె ప్రకృతి వనం..

**– నిర్లక్ష్యం నీడలో కొట్టుమిట్టాడుతున్నా పల్లె ప్రకృతివనాలు..**

**– గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి చేపట్టిన కార్యక్రమం**

**– బర్లు,ఎడ్లు మేయడానికి గొర్లకు షెడ్డుగా ఉపయోగపడుతున్నాయి.. – చోద్యం వ్యవహరిస్తున్న అధికారులు.. మండిపడుతున్న ప్రజలు..**




**పర్వతగిరి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** గ్రామాల్లో జరిగే పండుగలు, సంబురాలకు వేదికగా ఉండాలని భావించి ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతివనాలు నిర్లక్ష్యం నీడలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఎండిపోయిన మొక్కలు, చెట్లు, విరిగిన గేట్లతో కళావిహీనంగా మారి పల్లెప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యాన్ని వెక్కిరిస్తున్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పలు గ్రామాలలోని పల్లె ప్రకృతి వనాలకు నిర్వహణ లోపం శాపంగా మారింది. 33 గ్రామపంచాయతీల్లో గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటుచేశారు. రెండు సంవత్సరాలు ఎన్ఆర్ఈజీఎస్ పరిధిలో ఉండటంతో మొక్కలు బాగున్నాయి. అనంతరం గ్రామపంచాయతీ ఆధీనంలోకి పల్లె ప్రకృతి వనాలు వెళ్లాయి. పల్లెప్రకృతి వనాలను పట్టించుకోకపోవడంతో నీరు లేక ఎండిపోతున్నాయి. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పాలన ముగిసిన అనంతరం అటువైపు చూసేవారు కరువయ్యారు. ప్రతి పల్లెప్రకృతి వనానికి దాదాపు రూ.2 లక్షల వరకు వెచ్చించారు. కొందరు గ్రామపంచాయతీ నిధులు సైతం ఖర్చుచేసి మొక్కలు కొనుగోలు చేసి తీసువచ్చి నాటారు. మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏకంగా గొర్ల షెడ్డుగా వాడుతున్న పట్టించుకోని అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇప్పటికైనా ప్రభుత్వం నీరు అందించి పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని కోరుతున్నారు.

**ప్రతి గ్రామంలో ప్రజలకు సేద తీరడానికి, వినోదానికి ఒక పచ్చని ప్రదేశాన్ని పల్లె ప్రకృతి వనాల నిర్మాణం :**

పల్లె ప్రకృతి వనం అనేది తెలంగాణ లో గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి చేపట్టిన కార్యక్రమం.;ప్రతి గ్రామానికి ఒక ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో దీన్ని ప్రారంభించారు, అయితే ప్రస్తుతం చాలా వనాలు నిర్వహణ లోపంతో ఎండిపోతున్నాయి.

ప్రతి గ్రామంలో ప్రజలకు సేద తీరడానికి, వినోదానికి ఒక పచ్చని ప్రదేశాన్ని అందించడం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ వనాలను ఏర్పాటు చేశారు. నిర్వహణకు కూడా ఉపాధి హామీ కార్మికులను నియమించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలన్న ఉద్దేశ్యం నీరుగారిపోతోందని గ్రామాల్లో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**– విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**

**– సమస్మరణ దినోత్సవంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**రఘునాథపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లోఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లాలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే. అకాల వర్షం వచ్చినప్పుడు. తదితర సందర్భలల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయాకమన్నారు. పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆస్పీ పండరి చేతన్, ఘన్ పూర్, వర్ధన్నపేట ఏసీపీలు, రఘునాథపల్లి, నర్మెట్ట, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగాం సిఐలు, స్టేషన్ ఘనపూర్, రఘునాథపల్లి, చిల్పూర్, లింగాల ఘన్పూర్ ఎస్‌హెచ్‌ఓలు, రఘునాథపల్లి తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి




- బీసీల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం చాలా బాధాకరం
- విగ్రహం ధ్వంసం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు
- బీసీలపై ప్రేమ అంటున్న కాంగ్రెస్ సర్కార్ ఈ విషయంలో సమాధానం చెప్పి తీరాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఉర్సు దర్గా ప్రాంతంలోని ఆటో స్టాండ్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆ ప్రాంతానికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు బాధ్యులన్నీ వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీసీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని పోలీసులను అటు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదే ప్రాంతంలో ఇంతకు ముందు కూడా గుర్తు తెలియని వ్యక్తులు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తే నూతన విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.. మళ్ళీ ధ్వంసం చేయడం ఇదీ రెండో సారి ఇప్పటికయినా సామాజిక విప్లవమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి పోలీస్ అధికారులు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుంది పదేపదే ఇలాంటి మహాత్ముల విగ్రహాలు కూల్చుతున్న అటు ప్రభుత్వం ఇటు పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించి బీసీల ఆగ్రహానికి గురయ్యే పరిస్థితిని కొనితెచ్చుకోవద్దని ఇప్పటికైనా తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులు ప్రభుత్వాన్ని కోరారు. మహాత్ముల విగ్రహాలు కూల్చడం పై కఠినంగా వ్యవహరించాలని ఇది మొదటిసారి కాదు రెండవసారి కావడం బాధాకరం ఇప్పటికైనా కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటి వాటికి చరమగీతం పాడలేరు పోలీసులు కాబట్టి ఈ విషయాన్ని చాలా సీరియస్గా తీసుకొని లోతుగా అధ్యయనం చేసి సీసీ కెమెరాలు నమోదైన దృశ్యాలను సుమోటోగా తీసుకొని తక్షణమే నిందితుడిని కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## ఆర్.కేవి.వై పథకంలో రాయితీపై వ్యవసాయ పరికరాలు

**– మండల వ్యవసాయ అధికారి వీరభద్రం**

**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాన ఎస్ఎంఏఎం ఆర్‌కేవి వై పథకం ద్వారా రాయితీ పై వ్యవసాయ పరికరాలను అందించడానికి ధరకాస్తు ప్రక్రియ ప్రారంభం అయినదనీ కావలసిన రైతులు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చనీ దరఖాస్తులకు చివరి తేదీ 28. 10. 2025 అని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వారికి కింది అరతలు ఉండాలని తెలిపారు. పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్ సి, ఎస్టి మరియు జనరల్ ఒక లక్ష రూపాయల లోపు లబ్ది పొందు రైతులు కనిసం 1 ఎకరం లోపు వరకు భూమి కలిగి ఉండాలి అనిఒక లక్ష లేధ అంతకన్నా ఎక్కువ లబ్ది పొందు రైతులు ఖచ్చితంగా 1 ఎకరం భూమి కలిగి ఉండాలిఅన్నారు.

**యంత్రపరికరాల వివరాలు :** బ్యాటరీస్ ప్రేయర్స్ (258), పవర్ నాప్సాక్ స్ప్రయెర్ (53) పవర్ విడర్ (2) బ్రష్ కట్టర్ (3),పవర్ టిల్లర్ (2), స్ట్రా బేయిలర్ (2) అందుబాటులో ఉన్నాయని దరఖాస్తుల ఎంపిక విధానం ధరకాస్తు దారులు ధరకాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన మండల కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది అన్నా రూ.. ఇట్టి కమిటీకి కన్వీనర్‌గా మండల వ్యవసాయాధికారి ఉంటారు మరియు మెంబర్లుగా తహసీల్దారు మరియు ఎంపిడిఓ లు వ్యవహరిస్తారు అని తెలిపారు. దరఖాస్తుకు ఆఖరు తేదీ 28.10.2025 దరఖాస్తుకు కావలసిన ప్రతులు ధరకాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం ,ఆధార్ కార్డ ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, బ్యాంక్ పాసు పుస్తకం ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల చివర్లో ముగిస్తున్నందున ఈ నెల 28వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే లబ్ధి పొందగలరు అని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఇటీవల కాట్రపల్లి గ్రామానికి చెందిన వేల్పుగొండ ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించగా మంగళ వారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**– పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అందుబాటులో ఉండి సేవలందిస్తుందని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నరూ. మంగళవారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కుక్కెడెపు జయ శ్రీ భర్త కే ప్రభాకర్ అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ నికి ఆర్థిక సహాయం అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, పార్టీ ముఖ్య నాయకులు చెన్నబోయిన యాకయ్య, రాజేందర్, బూడిద సోమయ్య, రఘు, రవి పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగపూరి హైమ ఇటీవల అనారోగ్యం తో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, పార్టీ ముఖ్య నాయకులు పెండ్లి నరేష్, శాస్త్రబోయిన యాకయ్య, పుల్ల శ్రీను, అడ్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం

నార్కట్ పల్లి, అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలగించినందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులకు వేముల వీరేశం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితే రాజు యాదయ్య, నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, సామ కొండల్ రెడ్డి, ధార యాదయ్య, మేడబోయిన రాంబాబు, రాధారపు బిక్షపతి, చల్ల వాసుదేవ్, చల్ల సతీష్, దోసపాటి వేణు, మేకల గోపాల్, మాదాసు నరసింహ, మిట్ట శేఖర్ రెడ్డి, ఇట్ట బోయిన మహేష్, జనగ కనకయ్య, సిల్వర్ జ్ఞానేశ్వర్ గిరి, అయిలయ్య, కొమ్మనబోయిన రాజు, ఆరె కట్ల సాంబశివరావు, వేముల నరసింహ, ఇడుపుల బిక్షమయ్య, యాట సైదులు, బెల్లి గణేష్, చిలుక శ్రీనివాస్, ముఖ్యర మహేష్, బకరం జానీ, బద్దుల బిక్షం, మట్టపల్లి మేఘనాథ్, మెడబోయిన నాగరాజు, జక్కలి వెంకన్న, కడారి శ్రీనివాస్, బిల్లు లింగయ్య, గోసుల సుదర్శన్, దుబ్బాక శీను, తిరుగుడు రవి, దూదిమెట్ల సునీల్, జట్టి యాదయ్య, తెలు సూరినరసింహ పాల్గొన్నారు.

## కనకదుర్గ కాలనిలో ఘనంగా దీపావళి వేడుకలు

నల్గొండ అక్టోబర్ 20(ప్రజాజ్యోతి) నల్గొండ పట్టణ పరిధిలోని కనకదుర్గ కాలనిలో దీపావళి వేడుకలను కాలనీ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలంతా ఒక చోటికి చేరి కోరే విక్రమ్ రజిత ఇంటి వద్దఉన్న హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి.అనంతరం



వారందరు కలసి దీపావళి టపాకాయలు కాలుస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కోరి విక్రమ్, ఉపేందర్, రామకృష్ణ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చీకటిని తరిమి వెలుగులు నింపాలని ఉత్సాహంగా ఉండాలని లక్ష్మీ దేవి కృపకటాక్షాలతో కుటుంబ సభ్యులతో ఈ దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రతి ఇంట్లో సకల అష్టఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా దీపావాలి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరే విక్రమ్ , బోగరి రామకృష్ణ ఉపేందర్ ,శేఖర్ రజిత, రాధిక, కల్పన, కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాలాధారణ స్వాములకు ఉచిత అన్నప్రసాద వితరణ

మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి ): పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 22(నేటి) నుండి మాల ధారణ స్వాములకు పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో



ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాధవి దంపతులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించనున్నట్లు తెలిపారు. వివిధ పనుల నిమిత్తం మిర్యాలగూడ పట్టణానికి వచ్చే మాలాధారణ స్వాములు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న భావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కార్తీక మాసం మొదటి రోజు ప్రారంభం అవుతుండటమే కాక యాదృచ్ఛికంగా తమ వివాహ వార్షికోత్సవం కూడా కలిసి రావటం స్వామి వారి కృప అని అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని స్వాములు వినియోగించుకో వాలని కోరారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, బండి యాదగిరి రెడ్డి,రుణాల్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ,బెజ్జం సాయి, పాతూరి శరత్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ కౌన్సిలర్ సాయం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన 4వ వార్డ్ బిఆరెస్ కార్యకర్త కరగాళ్ల రాజు ఇటీవల మృతి చెందారు. సోమవారం రోజున మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ఆ కుటుంబాని పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతిని చిత్రపటానికి పువ్వులు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కాలనీ పెద్దలు కరగల్ల కుమార్, కొమ్ము లక్ష్మణ్, పోతగల శ్రీనివాస్, పోతగల లింగస్వామి, ఎడ్ల లింగస్వామి, తాళ్లపల్లి సతీష్ , మూటపురం రవి తదితరులు పాల్గొన్నారు.



## కొలువుల విజేతను అభినందించి...ఎస్సీ కాలనీలో దీపావళి వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో నియోజకవర్గం ను రాష్ట్రం లో మొదటి స్థానం లో నిలుపుతాం - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి ): దీపావళి పండుగ వేడుకలను మిర్యాలగూడ మండలంలోని గూడూరు ఎస్సీ కాలనీలో పేదలతో కలిసి జరుపుకున్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇరుగంటి లింగమ్మ,చిన్న మట్టయ్య దంపతుల కుమారుడు ఇరుగంటి నాగరాజు ఇటీవల జరిగిన గ్రూప్ -2పరీక్ష ల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపీఓ గా ఉద్యోగం దక్కించుకోవడం తో ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి అభినందించారు. పేద విద్యార్థులు ప్రతిభ తో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాక్షించారు. ఉద్యోగ భాధ్యతల్లో పేదవారికి అండగా నిలవాలని పేద విద్యార్థులకు సహాయం చేయాలని నాగరాజు ను కోరారు. అనంతరం



గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్థానికులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. దీపాలు వెలిగించి,స్వీట్లు పంచి, టపాసులు పేల్చి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అనే చీకటి పై మంచిఅనే వెలుగు సాధించిన విజయానికి గురుతుగా ఆనవాయితీగా



దీపావళి జరుపుకుంటారన్నారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, వెలుగులు నింపాలన్నారు.గ్రామం లో నూతనంగా నిర్మాణమై ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్న ఇందిరమ్మ ఇంటిని స్థానికులతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రం లో గూడులేనివారు ఆత్మగౌరవం తో బతకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో రాష్ట్రం లోనే నియోజకవర్గం ను మొదటి స్థానం లో నిలుపుతానని అన్నారు. పేదల సంక్షేమం కోసం మంత్రి పొంగులేటి తో మాట్లాడి అదనంగా మరో 300ఇళ్ళు తెచ్చానన్నారు. ఎమ్మెల్యే తమ కాలనీకి వచ్చి దీపావళి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఎస్సీ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు

### టీ ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రం లో టీ ఆర్ పి



రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు.వారి నిజమైన అభివృద్ధికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని తెలిపారు.తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూ,బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలు విద్య, ఉపాధి,రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిర్లక్ష్యమేనని,బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలి అని జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు.టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షికంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు.బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా,మా పోరాటం ఆగదు.బీసీలకు వారి గౌరవం,హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని వట్టె జానయ్య యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ,బొమ్మగాని సైదులు గౌడ్,వల్లాల సైదులు,సైదులు, మల్లేష్,సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి రాజకీయ కృషి భవిష్యత్ తరాలకు ఆదర్శం

### దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

తుంగతుర్తి, అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి): మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన కృషి, ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఉమ్మడి నల్గొండ, వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి అన్నారు.

మంగళవారం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని తుంగతుర్తిలో ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దామోదర్ రెడ్డి భౌతికంగా దూరమైన ఆయన పేరు ఎప్పటికీ సూర్యాపేట తుంగతుర్తి ప్రజలు మర్చిపోలేరని అన్నారు.

అధికారంలో ఉన్న లేకున్నా ఈ ప్రాంత కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. దామోదర్ రెడ్డి ఆశ సాధనలో ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి ఈ ప్రాంత రాజకీయాల్లో



క్రియాశీలక పాత్ర పోషించాలని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ తంగెళ్ళ జితేందర్ రెడ్డి, శ్రీ తీగల నరేశ్ , పీఆర్టీయు పత్రికా సంపాదకులు శ్రీ ధర్మారపు వెంకటయ్య , మాజీ ప్రధాన కార్యదర్శులు రామలింగారెడ్డి , శ్రీ వీర బాబు , మాజీ గౌరవాధ్యక్షులు శ్రీ కోటయ్య , శ్రీ శివశంకర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా బాధ్యులు మరియు వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## మేం ఏం పాపం చేశాము అమ్మ!!

### అందర్నీ కంటతడి పెట్టిస్తున్న సంఘటన

### ఇద్దరు పిల్లలను చంపి ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

కొండమల్లేపల్లి, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండల



కేంద్రంలో దీపావళి పండుగ పూట తీవ్ర విషాదం చోటుచేసు కుంది. పట్టణంలోని హైదరాబాద్ రోడ్లో గల ఒక ఇంట్లో ఇద్దరు పిల్లలు, తల్లి చనిపోయిన విషయం స్థానికుల సమాచారంతో వెలుగు లోకి వచ్చింది.కొండ మల్లేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, జనకాల గ్రామానికి చెందిన కుంచాల రమేష్, నాగలక్ష్మి దంపతులు సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కొండ మల్లేపల్లి పట్టణానికి బతు కుతెరువు కోసం వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. వారికిఇద్దరు పిల్లలు మోహన్ సాయి (07), అవంతిక (09) ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య



తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో ఇంట్లో ప్రశాంతత కరువైంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కూడా భార్యాభర్తల మధ్య తీవ్రమైన గొడవ జరిగింది. ఈనేపథ్యంలో భర్త కుంచాల రమేష్ కోపంతో ఇంటి నుంచి బయటికి వెళ్లిపోవడమే కాక తన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. భర్త తీరు వల్ల నిత్యం ఎదురవుతున్న కష్టాలతో విసిగిపోయిన భార్య నాగలక్ష్మి, భవిష్యత్తుపై ఏర్పడిన అభద్రతా భావంతో తీవ్ర మనస్థాపానికి గురైంది. ఆ క్షణంలో ఏం చేయాలో తెలియని క్షణికావేశంలో దారుణ నిర్ణయం తీసుకుంది.ముందుగా తన ఇద్దరు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఆ తర్వాత తాను కూడా ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సో మవారం ఉదయం పొద్దెక్కినా తలుపులు తెరవకపో వడంతో అనుమానం వచ్చిన చుట్టుపక్కల వారు వెళ్లి చూడగా వాళ్ళు విగత జీవులుగా పడి ఉండడంతో వెంటనే పోలీసులకు



సమాచారం అందించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాలని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. ఇట్టి విషయంపై మృతురాలి తండ్రి తన్నీరు పెద్ద రాములు ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మల్లేపల్లి సిఐ దర్యాప్తు చేస్తున్నారు.

## ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ నిరుపేదలకు ఉచిత బియ్యం పంపిణీ

నాంపల్లి, అక్టోబర్,21(ప్రజా జ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండలంలోనీ పలు గ్రామాల్లో 200 మంది వృద్ధుల కుటుంబాలకు ఈఎల్వి భాస్కర్



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బియ్యం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు తల్లోజు ప్రవీణ్ చారి, పానగంటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యా ,వైద్యం, ఉపాధి కల్పనా, ప్రధాన లక్ష్యంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరోనా సమయంలో తమ వంతుగా పేదలకు సేవ చేశామని, నల్గొండ జిల్లాకి తనవంతు సేవా చేయటం లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ అన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో తమను భాగస్వామ్యులను చేసినందుకు నాంపల్లి మండలంలో ఉన్న ఫౌండేషన్ సభ్యులు వారిని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నలిమేల నరేష్, దామెర సహదేవ్, భూషిపాక అంబేద్కర్, కడారి బోస్, తిరుమని పుష్ప గిరి, జేరిపోతుల శ్రీధర్, భిక్ష%శీ%, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొనారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### జక్కి శ్రీకర్ ను అభినందించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

తుంగతుర్తి, అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మంగళవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు విద్యార్థి శ్రీకర్ ను పూలమాలతో సన్మానించి ప్రశంస పత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, ఉపాధ్యాయులు రాజన్న, సహదేవ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: తహాశీల్దార్

తుంగతుర్తి, అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ లో ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాను



నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ దయానందం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం లో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ జాబ్ మేళాతో దాదాపు 5వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు సకాలంలో ఈనెల 25న హుజూర్ నగర్ లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదగిరి, ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేష్, జీపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

– ఎలాంటి విపత్తు సంభవించిన ముందుగా స్పందించేది కలెక్టర్ – సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, సీపీ

– విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు













**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రమైన పోలీస్ హెడ్ హెడ్ క్వార్టర్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ జి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ మరణించిన వారి సేవలను గూర్చి ప్రసంగించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ఐజి కలెక్టర్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విరామం లేకుండా అనునిత్యం, ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే పోలీసు వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు సజావుగా ఉన్నప్పుడే సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడేసాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలుఅనన్యసామాన్యమైనవని కొనియాడారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఎలాంటి విపత్తు సంభవించినా, ముందుగా స్పందించేది పోలీసులేనని గుర్తు చేశారు. పండుగలు, వీ.వీ.ఐ.పీల పర్యటనలు ఇలా ఏ రకంగా చూసినా పోలీసులు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమైనవని కలెక్టర్ శ్లాఘించారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వారెడ్డి, అదనపు డి. సి. పి ( ఎ. ఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , సీఐలు, ఎస్.ఐలు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా నర్సింహా స్వామి జాతర







**కమ్మర్‌పల్లి అక్టోబర్ 21, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామం లో బొంగు ల గుట్ట మీద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మి నర్సింహా స్వామి జాతర ను నిర్వహిచారు. అర్చకులు స్వామి వారికీ పూజలు చేసి,పల్లకి సేవ నిర్వహిం చారు. తరువాత అన్న వితరణ కార్యక్రమంనిర్వహించరు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు వేంకటి, గణేష్, ఉపాధ్యక్షుడు జాగిర్యాల రాజేష్, క్యాషియర్ కట్ట రాజు, రాములు, బక్కన్న, నర్సింగ్, లింబాద్రి, ఎల్లయ్య, గంగన్న, చిన్న ముత్తెన్న, పోశన్న, మండలరాజన్న, పాల్గొన్నారు.

## తెలంగాణ వర్సిటీలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో తక్షణ ప్రవేశాలు



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)** డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సులలో ప్రవేశం కోసం టీ జి ఐ సి ఈ టి- 2025-26 అర్హత సాధించిన మరియు అర్హత లేని అభ్యర్థులకు తక్షణ ప్రవేశాల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఈ ఎంపిక ప్రక్రియలో ఎంసీఏలో రెండు ఎంబీఏలో ఒక సీటు భర్తీ చేయడం జరిగిందని డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్ డా వాసం చంద్రశేఖర్ తెలిపారు. ఈ తక్షణ ప్రవేశాల ఎంపిక ప్రక్రియలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రవీణ్ మామిడాల ఎంసీఏ విభాగాధిపతి డా నీలిమ,డా. అతి సుల్తాన్ గౌరీ, ఎంబీఏ విభాగం నుండి డాక్టర్ రాజేశ్వరి జూనియర్ అసిస్టెంట్ డాక్టర్ రవీందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ కాలేజీకి దక్కిన అరుదైన గౌరవం

డాక్టర్ సుధాకర్ మాడవేడిని థాయిలాండ్‌లోని

షినావత్ర విశ్వవిద్యాలయంలో పరిశోధకునిగా (రీసెర్చ్ ఫెలో) నియామకం



**ఆర్మూర్అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, జేఎన్టీయూ హైదరాబాద్‌తో అనుబంధ కళాశాల క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (కె సి ఈ ఏ) బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సుధాకర్ మాడవేడిని థాయిలాండ్‌లోని షినావత్ర అంతర్జాతీయ విశ్వవిద్యాలయం (ఎస్ ఐ యు) హానరరీ రీసెర్చ్ ఫెలోగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తుంది. అక్టోబర్, 2025 నుండి డిసెంబర్ 2028 వరకు ఈ విశ్వవిద్యాలయ రీసెర్చ్ ఫెలోగా డాక్టర్ సుధాకర్ మాడవేడి కొనసాగనున్నారు. ఈ నియామకం క్షత్రియ కాలేజీ యొక్క నాణ్యమైన మానవ వనరుల చిహ్నంగా భావిస్తున్నాము. డా. సుధాకర్ మాడవేడి రీసెర్చ్ ఫెలోగా నియామకం ప్రపంచ విద్యపరమైన సహకారంజ్ఞాన మార్పిడికిడా. సుధాకర్ ప్రస్తుతం (ఐ ఎన్ టి ఐ) ఇంటర్నేషనల్ యూనివర్సిటీ మలేషియానందు రీసెర్చ్ ఫెలోగా కొనసాగుతున్నారు. ఈ నియామకం కళాశాల విద్యా నైపుణ్యం నాణ్యత పట్ల తన నిబద్ధతకు ధృవీకరణగా భావిస్తున్నామని డా.సుధాకర్ మాడవేడి ని అభినందిస్తూ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్,అన్నారు. కార్యదర్శి అల్జాపూర్ దేవేంధర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస్ సిబ్బంది డా.సుధాకర్ మాడవేడిని అభినందించారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్‌లో పెట్ సంగం విద్యార్థిని ప్రతిభా



**గాంధారి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర స్థాయి ఎస్జీఫ్ అండర్%- %17 వాలీబాల్ బాలికల విభాగంలో ఉమ్మడి నిజామాబాద్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ జట్టులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెట్ సంగం విద్యార్థిని సుజన ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబర్చింది.సుజన ఆటతీరు రాష్ట్రస్థాయిలో అందరి ప్రశంసలు పొందింది. ఆమె విజయంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. స్పోర్ట్స్ ఫీల్డ్‌లో పెట్ సంగం గర్వకారణంగా నిలిచిన సుజనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## వైద్యనాథ్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని శ్రీ వైద్యనాథ్ ఆలయంలో మంగళవారం అమావాస్య,కార్తీక పౌర్ణమి ప్రారంభం సందర్భంగా ఆలయ కమిటీ వారు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, తదుపరి ప్రసాదాలను అందజేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క వైద్యనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## ఉత్తమ జర్నలిస్టు శ్రీనివాస్‌కు సన్మానం




**ఆర్మూర్, అక్టోబర్ 21: (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, తెలంగాణ కేసరి దినపత్రికలో రెండోసారి రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికై అవార్డు పొందిన సాత్ పుతే శ్రీనివాస్ కు నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్, కార్యదర్శి తమ్మే వినోద్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ మాట్లాడుతూ సీనియర్ రిపోర్టర్ గా ఉన్న శ్రీనివాస్ ప్రజల సమస్యలతో పాటు అక్రమాలు అవినీతి అక్రమాలపై చక్కటి వార్తలు రాశారన్నారు. రాబోయే రోజుల్లో తన కలంతో మరిన్ని ప్రజలకు ఉపయోగపడే సమస్యలపై వార్త కథనాలు రాయాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైనందుకు ప్రెస్ క్లబ్ లోని సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమృతాల శ్రావణ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కోశాధికారి లిక్కి శ్రావణ్, సంయుక్త కార్యదర్శి ముకేష్, సలహాదారులు షికారి శ్రీనివాస్, మహేష్, సభ్యులు ఖోడే మనోహర్, గణేష్ గౌడ్, విన్సెంట్, భారడ్ గణేష్, చరణ్ గౌడ్, రాజేందర్, నితీష్. తదితరులు పాల్గొన్నారు.

## చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

– జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో

పేకాట ఆడినందుకు ఇప్పటికే 469 మందిపై కేసులు నమోదు

– జిల్లాలో ₹10,40,089/-

నగదు, 321 మొబైల్స్, 45 మోటార్ సైకిళ్లు స్వాధీనం

– జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 21. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జూదం (పేకాట) ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. తేదీ 18.10.2025 నుండి ఇప్పటివరకు వివిధ



పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ దాడుల్లో మొత్తం 82 కేసులు నమోదు చేసి 469 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి పోలీసులు ₹10,40,089/- నగదు, 321 మొబైల్ ఫోన్లు, 45 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ %-%పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు వ్యక్తి, కుటుంబం మరియు సమాజానికి ఘోరమైన హాని కలిగిస్తాయి. ఇవి వ్యక్తులను అప్పుల్లో నింపి ఆర్థిక విధ్వంసానికి గురి చేస్తాయి. కుటుంబాల్లో ఘర్షణలు, నిరాశ, అనాథత్వ భావనలు ఏర్పడతాయి మరియు దారుణ పరిణామాలైన ఆత్మహత్యల వరకూ దారితీయవచ్చు. ఆత్మీయుల భావోద్వేగం, పిల్లల భవిష్యత్తు ఎ ఇవన్నీ జూదం వల్ల ప్రమాదంలో పడతాయి అని ఎస్పీ తెలిపారు. జూదం మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలను నిరోధించడం అందరి సామాజిక బాధ్యత. కుటుంబ శ్రేయస్సు, సమాజ భద్రత కోసం ఇటువంటి కార్యకలాపాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే గ్రామాలు, పట్టణాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లు, బహిరంగ ప్రదేశాల్లో జూదం (పేకాట) లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసినా లేదా ఎవరు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్నా, వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 86133, 100 డయల్ లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## వాహన కార్మికులను అదుకోవాలి



**రామారెడ్డి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)** ఆటో,ఈకో వాహనాల కార్మికులను ఆదుకోవాలి అని మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆటో,ఈకో వాహన కార్మికులకు ప్రభుత్వం సహకరించాలని కోరుతూ,ఈ సందర్భంగా మోహన్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యల పై చర్చించారు. సమస్యల పరిష్కారానికి మహమ్మద్ షబ్బీర్ అలీ తో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకుడు సిహెచ్. అశోక్ కుమార్,ఎం. నరేష్ గౌడ్, కే. సంతోష్ , కే. ప్రసాద్, టి. మనీష్, బి.రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముగ్గురు పిల్లల నిబంధనను రద్దుకు ప్రభుత్వంకు ధన్యవాదాలు

– మోపాల్ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)** ఎన్నికల్లో పోటీ చేయడానికి ముగ్గురు సంతానం ఉన్నవారు అనర్హులని పేర్కొన్న నిబంధనను ప్రభుత్వం ఉపసంహరించుకుందని తాజా జీవో జారీ చేస్తూ ఆ పరిమితిని తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా 2018 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో (గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్) పోటీ చేసేందుకు గరిష్ఠంగా ఇద్దరు సంతానం మాత్రమే ఉండాలనే నిబంధనను అమలు చేసిందని, మూడు లేదా అంతకంటే ఎక్కువ సంతానం ఉన్నవారు అర్హులు కాదని స్పష్టంగా పేర్కొనబడింది. అయితే, సామాజిక వాస్తవాలు, ప్రజల అభ్యర్థనలు, ఆ నిబంధన వల్ల అనేక సామాన్యులు ప్రజాప్రతినిధులుగా ఎదగలేకపోతున్నారనే కారణాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంది. తాజా జీవో ప్రకారం, ఇకపై సంతానం పరిమితి నిబంధన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేయవచ్చు. ఈ నిర్ణయం అనేక రాజకీయ నాయకులు, గ్రామస్థాయిలో సేవ చేయాలనుకునే సామాన్యుల్లో ఆనందాన్ని కలిగించింది. అధికార వర్గాల ప్రకారం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మోపాల్ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ హమ్మిద్ తెలిపారు. ప్రజా ప్రతినిధి అవ్వాలన్న కళ్ళతో ఉన్న అనేకమంది సామాన్యులకు శుభవార్త! ముగ్గురు సంతానం ఉన్నవారు కూడా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు ఎన్నేళ్లుగా అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధన ను ప్రభుత్వం అధికారికంగా రద్దు చేసింది తాజా జీవో విడుదల చేస్తూ ఈ పరిమితిని పూర్తిగా తొలగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి మోపాల్ మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఆమిద్ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# పొద్దుతిరుగుడు సాగుతో అధిక లాభాలు






చిన్నకోడూరు, అక్టోబర్21, (ప్రజా జ్యోతి): పొద్దుతిరుగుడు పంట సాగుతో రైతులు అధిక లాభాలను ఆర్జించవచ్చని ఎఫ్పిఒ చైర్మన్ గడ్డం వెంకట్ రెడ్డి తెలిపారు. జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా స్థానిక రైతు వేదికలో పొద్దుతిరుగుడు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పూర్తి సాంకేతిక మార్గదర్శకాలను పాటించి పంటల రకం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌ను ఆలోచించి పంటను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జయంత్ కుమార్, ఎఫ్పిఓ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, కార్యదర్శి మొసర్ల మధు సుధన్ రెడ్డి, ఏఈఓ లు శివ,జమీల్, ప్రేమ్ సాయి, శ్రీకాంత్, శిరీష, ఝాన్సీ, నిర్మల తదితరులున్నారు

# మల్లన్న కాలనీలో నత్తనడకన డ్రైనేజీ పనులు

- వారం రోజులుగా కాలనీవాసులకు నీటి కొరత
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఆలస్యం అవుతున్న డ్రైనేజీ పనులు అంటున్న ప్రజలు



మనోహరాబాద్, అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ గ్రామంలో మల్లన్న కాలనీలో నత్త నడకన డ్రైనేజీ పనుల వల్ల మిషన్ భగీరథ నీటి పగిలిపోయి కాలనీవాసులకు నీళ్లు రాక వారం రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నత్త నడకన పనులు నిర్వహించడంతో మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలంటే ఆలస్యం అవుతుందని మల్లన్న కాలనీవాసులు వాపోతున్నారు. మంగళవారం, కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో బోరు బావి నుంచి నీళ్లు తెచ్చుకొని ఇంట్లో ఇతర అవసరాలకు వాడుకుంటున్నామని మల్లన్న కాలనీ మహిళలు ఆరోపిస్తున్నారు. త్వరగా డ్రైనేజీ పనులు పూర్తి చేసి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చూడాలని మల్లన్న కాలనీవాసులు కోరుతున్నారు.

# పశు వైద్యశాలలో ఉత్తమ సేవలు అందాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రేగోడు ప్రజా జ్యోతి (21 అక్టోబర్) రేగోడ్ మండల కేంద్రంలోని పశువైద్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. పశువులకు అందిస్తున్న టీకాలు, నులిపురుగుల నిర్మూలన తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాలయంలో అందించే సేవలపై ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ కీలకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి: కలెక్టర్
- అమరుల త్యాగాలు మరువలేనివి - అదనపు ఎస్పీ మహేందర్
- అమరవీరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం చేసిన కలెక్టర్
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్













మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 21 : పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ మెదక్ పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అమరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. మారుమూల, కూ..గ్రామానికి వెళ్లి అధికారులు సేవచేయ డం ,ప్రజలు ఏలాంటి భయాందోళనకు గురికాకుండా నివసించడం పోలీసు గొప్పతనం అన్నారు. హైదరాబాద్కు దగ్గరలో ఉన్న మెదక్ జిల్లాలో కూడా గత 20 సంవత్సరాలలో అసాంఘిక కారణాలవల్ల చాలామంది పోలీసులు చనిపోవడం బాధాకరమ న్నారు. పోలీసు వారికి ప్రజలు, ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు మరువలేనివని , వారి చూపించిన ఆశయాల కొనసాగింపే వారికి నిజమైన నివాళి అని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చాలా గొప్పవి అని, ప్రతి సంవత్సరం అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ధైర్యసహసాలతో పోలీసు డిపార్ట్మెంట్ మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు

- మండల పశు వైద్యాధికారి లక్ష్మి



మనోహరాబాద్, అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం, పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశు వైద్యాధికారి లక్ష్మి తో పాటు తన సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చారు. రైతుల పొలాల వద్ద పశువుల పాకల వద్ద రైతులతో కలిసి గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని పశు వైద్యాధికారి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వి రవి, వి ఎల్ ఓ మల్లేష్, వి ఏ గోపాలమిత్ర చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# సహాయ వంట మనుషుల పోస్టులకు దరఖాస్తులు

మిరుదొడ్డి, అక్టోబర్ 21, ( ప్రజా జ్యోతి ) : మిరుదొడ్డి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక హాస్టల్లో రెండు సహాయ వంటమనిషి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ ప్రవీణ్ బాబు తెలిపారు. మంగళవారం మిడిదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ సహాయ వంట మనుషుల పోస్టులకు ఈనెల 22, 23వ తేదీలలో కస్తూర్బా హాస్టల్ లో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తు చేసుకునే వారి విద్యార్హత ఏడవ తరగతి ఉండాలన్నారు. ఇట్టి పోస్టులకు మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

- సూపరింటెండెంట్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్



శివ దయాల్ మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 21: సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ జిడి ఎమ్ ఓ,ఎస్ నియామకానికి ఒప్పంద ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సూపరిండెంట్. డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ తెలిపారు. వాక్- ఇన్ ఇంటర్వ్యూలు. అక్టోబర్28. న ఉదయం 11 గంటల నుండి 03 గంటల వరకు మెదక్ కలెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించ డం జరుగుతుంద న్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ మెదక్ జిల్లా ప్రధాన ఆసుపత్రి కార్యాలయం సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు జీడీఎంఓస్ నియామకానికి ఒప్పంద ప్రాతిపదికన నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రిన్సిపల్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు ఖాళీలు( 11) ఉన్నాయని, అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ జిడిఎంఓస్ (01) పోస్టు కలదని సివిల్ అసిస్టెంట్ సర్జన్ వేతనం నెలకు(01) లక్ష రూపాయలు సివిల్ అసిస్టెంట్ సర్జన్(జి డి ఎం ఓ) కు వేతనం 52,351 ఇవ్వబడుతుందన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ అర్హతలు గురించి తెలియజేస్తూ ఏదైనా స్పెషలైజేషన్ ఎం.డీ/ఎం.ఎస్, డి.ఎన్బి అదనంగా ఎం.బి.బి.ఎస్ మరియు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అని తెలిపారు, అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జీ.డిఎంఓస్) పోస్టుకు ఎంబీబీఎస్ మరియు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించే చోట అమలు చేయబడుతుందని అభ్యర్థుల వయసు 01-08-2025 నాటికి 45 సంవత్సరాల లోపు ఉండాలని స్థానిక అభ్యర్థులకు, స్థానికేతర అభ్యర్థులకు ప్రాధాన్యంత ఇవ్వబడుతుంది అన్నారు. ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ అకాడమిక్ ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో స్టడీ సర్టిఫికెట్లు ధృవీకరించబడిన ఆధార్ కార్డు పాన్ కార్డుతో హాజరు కాగలరని తెలిపారు. అభ్యర్థులపైఈ నియామకం పూర్తిగా ఒప్పంద ప్రాతిపదికన గరిష్టంగా 31 -3 -2026 వరకు లేదా అవసరాన్ని బట్టి ముందుగానే రద్దు చేయబడుతుందని నియామకమైన వారు మెదక్ జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో జిల్లా ప్రధాన ఆసుపత్రి మెదక్ జిల్లా సూపరిండెంట్ ఆధ్వర్యంలో పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 919394514999 ఈ నెంబర్కు సంప్రదించాలన్నారు.

# కల్వర్టుల ఎత్తు పెంచాలి



మునిపల్లి అక్టోబర్21(ప్రజాజ్యోతి): మునిపల్లిమండల పరిధిలోని మన్ సాన్ పల్లి,చిన్న చెల్మెడ,బోదపల్లి,ఖమ్మం పల్లి,లింగంపల్లి ,శివార్లలో అతి తక్కువ ఎత్తులో ఉన్న కల్వర్ట్ లతో వర్షము నీరు పైనుండి పారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ప్రాంతాల ప్రజలు అంటున్నారు. ఈ సంవత్సరము లో అతి భారీ వర్షాలు కురిశాయి. ఈ నే పథ్య ములో వరద ఉధృతి పెరిగింది అని అంటున్నారు. పలుసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వచ్చే సంవత్సరం వరకు కలవర్టు లను సర్వే చేసి యెత్తు పెంచాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు.

# రైతులు వరికొయ్యలను కాల్చొద్దు

- వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం
- భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 21, గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు. ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముంది

**కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది**

వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదమూ ఉంది. కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగికలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది- మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా) 4శాతం ఫాస్పరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

**ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి**

చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో పశువులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు. దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుంది. వరి కొయ్యలను తగలబెట్ట డం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

# నిరుపేదలకు వరం కళ్యాణ లక్ష్మీ చెక్కులు

- ఎమ్మెల్యే సోదరుడు పి సుధాకర్ రెడ్డి



నారాయణఖేడ్ అక్టోబర్ 21 ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోమనూర్ మండల్ తోర్నాల్ గ్రామానికి చెందిన మేతిరి సరె మ్మ, భర్తజయవంత్ కు మంగళవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు వరంల మారాయని, నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగారెడ్డి పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, దళిత నాయకుడు అంబోజి, యూత్ కాంగ్రెస్ ఖేడ్ అధ్యక్షులు సిద్ధారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమములో పాల్గొన్న మియాపూర్ బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మియాపూర్ బిజెపి నాయకులు గుండు గణేష్ ముదిరాజ్. జూబ్లీహిల్స్. బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ఆఖరి రోజు అయిన మంగళ వారం ఉదయం నుండి నగరం లోని వివిధ ప్రాంతాల అభిమానం తో వచ్చిన బిజెపి పార్టీ నేతలు శ్రేణుల కోలాహలంగా ఊరేగింపు గా నామినేషన్ రిటర్నింగ్ అధికారులకి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, పార్నంది నాగులు, జై శ్రీను, కొంచం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంమని ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ ఎం.ఎ.అజీజ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో వెల్జాల్ గ్రామానికి చెందిన జుబేదా బేగం 60వేలు,నీరడీ లక్ష్మీ దేవమ్మకు 24వేల 500రూపాయలు అలాగే ఆయిల్ రామస్వామి గౌడ్‌కు 24వేల 500రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ ఎం.ఎ.అజీజ్, మాజీ ఉప సర్పంచ్ బి.నర్సింహులు నాయకులు తిరుమణి కృష్ణయ్య గౌడ్, సీ.లింగం యాదవ్,ఎండి జాఫర్, లకుమల్ల మల్లేష్, ఏ కిరణ్ కుమార్ గౌడ్, చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, ఎం.డి.ఇస్మాయిల్, అంజనేయులు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి అమావాస్య విశిష్ట మైంది..

- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్...





**బోయిన్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** దీపావళి అమావాస్య సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో దాత మర్రి పుష్పల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొని పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామరావు, నరేందర్, అజిత్, పుట్టినరసింహ, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, దుర్గయ్య, క్రాంతి, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక నుంచి భారీ ర్యాలీతో బయలుదేరిన బండ కార్తిక రెడ్డి

- ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీకి విజయం కాయం






**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ తార్నాక నుండి పార్టీ కార్యకర్తలు నాయకుల తో కలసి భారీ ర్యాలీ తీసిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు బండా కార్తీక్ రెడ్డి. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీకి బిజెపి తెలంగాణ రాష్ట్ర జాతీయ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి హాజరయ్యారు. ఈ ఉప ఎన్నికల సందర్భంలో సికింద్రాబాద్ తార్నాక నుంచి భారీ ర్యాలీతో బయలుదేరిన బండ కార్తిక రెడ్డి జూబ్లీహిల్స్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రజలు గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. ర్యాలీలో పలువురు రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - దేశ అంతర్గత భద్రతను కాపాడే పోలీసు వీరుల త్యాగం వెలకట్టలేనిది - జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి







**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల చిరస్మరణీయమైనదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు. పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారని ఆయన అన్నారు. దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థం ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎం తో ఆదర్శమన్నారు. జిల్లా పరిపాలనలో పోలీస్ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, జిల్లా ప్రజల తరపున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... దేశ అంతర్గత భద్రతను కాపాడుతూ, చట్టాన్ని అమలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వీర పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదుని, ప్రజలకు సేవ చేసే మహత్తర అవకాశంగా భావించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ తో పాటు వారి త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సంధార్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, రక్తదాన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పి కే. నారాయణ రెడ్డి కోరారు. పోలీస్ పరేడ్ అనంతరం అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్పి బి.రాములు నాయక్ జిల్లా లోని పోలీస్ అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనం మధ్య జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్‌పి లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, బాల కృష్ణ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, ఆర్ డిఎస్‌పి వీరేష్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా మాల గోవిందు





## తాండూరు నుండి భారీగా తరలి వెళ్లిన మాల మహానాడు ప్రతినిధులు

**తాండూరు అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల భరిలో తాండూరు మండలం మిట్టబాస్పల్లి గ్రామానికి చెందిన మాల గోవిందు మంగళవారం రోజు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాల గోవిందు, మాల మహానాడు ప్రతినిధుల బృందం సభ్యులు మాట్లాడుతూ తొలిసారిగా మాల మహానాడు బలపరిచిన అభ్యర్థిగా మాల గోవిందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో స్వాతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నాడని చెప్పారు. ఇక నుంచి ప్రత్యక్ష ఎన్నికలలో మాల మహానాడు అభ్యర్థులు పోటీలో ఉంటారని చెప్పారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాల మానాడు అభ్యర్థిగా గణ విజయం సాధించి చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే రాజ్యాధికారం ఒక్కటే మార్గమని చెప్పారు. రాజ్యాధికారం సాధించాలంటే అట్టడుగు వర్గాలు చట్టసభల్లోకి అడుగు పెట్టడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ప్రజల అండతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించడం కోసం ఎందాకైనా వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధుల బృందం సభ్యులు తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చుట్టూ మతిస్థిమితం లేని వ్యక్తుల ప్రభావం

- రోడ్లపై వింత అరుపులు - భయంతో ప్రయాణికులు పరుగులు






**సికింద్రాబాద్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో రోజురోజుకూ భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చే ప్రయాణికులు తీవ్రమైన భయభ్రాంతులకు గురవుతున్నారు. కారణం మతిస్థిమితం లేని వ్యక్తులు కొందరైతే, మద్యం మత్తులో తిరిగే మరి కొందరు వ్యక్తులు రైల్వే స్టేషన్ చుట్టు పక్కల ప్రాంతాల్లో అసభ్యకర ప్రవర్తన చేయడం, బట్టలు లేకుండా తిరగడం, పెద్దగా అరవడం, రోడ్డు పై పడుకోవడం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా ఇలాంటి వ్యక్తులు స్టేషన్ చుట్టూ సంచరించడం వల్ల పాదాచారులు, వాహనదారులు భయంతో వణుకుతున్నారు. కొంతమంది మహిళలు ఈ ప్రాంతం గుండా వెళ్లడానికి కూడా వెనుకాడుతున్నారు. అనేకసార్లు మతిస్థిమితం లేని వ్యక్తులు ప్రవర్తన వల్ల ప్రయాణికులు తప్పించుకునే క్రమంలో చిన్నపాటి ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నా ఘటనలు కూడా ఉన్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం పై ప్రయాణికులు ఆగ్రహం :** రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు చెప్పేది గత కొన్ని నెలలుగా ఈ సమస్యను పలుమార్లు పోలీసు శాఖకు, రైల్వే అధికారులకు తెలియజేసినా, కేవలం సమస్య పై దృష్టి పెడతామని మాట తప్ప, ఎటువంటి స్థిరమైన చర్యలు తీసుకోలేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. రోజు కు ఇలాంటి వ్యక్తులు స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్‌ల పై, అండర్‌పాస్‌ల వద్ద, బస్ బే ప్రాంతాల్లో కనబడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నరు.

ప్రజలు ముఖ్యంగా మహిళలు, రాత్రి సమయంలో రైల్వే స్టేషన్‌కు ఇచ్చే సమయంలో భయపడుతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైల్వే స్టేషన్ పరిసరాల్లో నిరంతర పోలీసు గస్తీలు ఉండాలని కోరుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరా ప్రాంతాలలో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తులను పునరావాస కేంద్రాలకు తరలించలి అని డిమాండ్ చేశారు.

# కంటోన్మెంట్‌లో 303 కోట్ల వ్యయంతో భారీగా నాలాలు, డ్రైనేజీల నిర్మాణం

## ప్రజల సూచనలతోనే పనులు ప్రారంభిస్తాం - ఎమ్మెల్యే శ్రీ గణేష్






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి కేటాయించిన రూ.303 కోట్ల నిధులతో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రజల సూచనలు, భాగస్వామ్యంతో జరగాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు ప్రస్తుత సీఈఓ మధుకర్ నాయక్, నూతన సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది ను ఎమ్మెల్యే శ్రీ గణేష్ కలిసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్క్రో ఖాతాలో జమ అయిన నిధులను పారదర్శకంగా వినియోగించి, ప్రజల అవసరాల ఆధారంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనలను స్వాగతించిన అధికారులు బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో హెచ్‌ఎంటీఏ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజలకు పిలుపునిస్తూ నియోజకవర్గ ప్రజలు, మేధావులు తమ ప్రాంతాల్లో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించిన సూచనలు, సలహాలను నేడు ఉదయం 11 గంటలకు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి వచ్చి వినతిపత్రాల రూపంలో అందజేయాలి తెలిపారు. కంటోన్మెంట్ చరిత్రలో ఇంత భారీగా నిధులు రావడం ఇదే తొలిసారి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలి అని పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే డీఈఓ దినేష్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై తిరుమలగిరిలోని బి -1 ల్యాండ్స్ పరిధిలో ఉన్న 4.71 ఎకరాల భూమిని క్రిస్టియన్ సెమెట్రీ నం.5కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే "ఎక్స్చేంజ్ ఆఫ్ ల్యాండ్" విధానంలోనైనా ఈ భూమి కేటాయింపులు చేయాలని, అవసరమైతే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.



# గవర్నర్‌ను కలిసిన తల్లోజు ఆచారి

**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో మంగళవారం జాతీయ మాజీ బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మర్యాదపూర్వకంగా కలిసారు.గవర్నర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కల్వకుర్తి అభివృద్ధిపైన మరియు పలు విషయాలను గవర్నర్‌తో చర్చించినట్లు ఆయన తెలిపారు.అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అనేక సమస్యలను గవర్నర్‌తో విన్నవించినట్లు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను కలసిన దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి నాయకులు, కార్యకర్తలు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని తుకారాం గేట్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ తనను కలసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు సంతోష్ తో పాటు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఈ దీపావళి పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేని కలవడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలలో పలు విభాగాల ప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఫైర్ ఇంజన్ ఢీకొని ఒకరికి మృతి, ఇద్దరికి గాయాలు
- గాయపడ్డ వారికి గాంధీ హాస్పిటల్ చికిత్స



**సికింద్రాబాద్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** సోమవారం ఉదయం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ క్రాస్ రోడ్ విఎస్టి చౌరస్తా వద్ద జరిగిన దుర్ఘటనలో ఒక బాలిక అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, బండ్లగూడాకు చెందిన ఒక కుటుంబం ద్విచక్రవాహనంపై (యాక్టివా) రాంనగర్ వైపు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ఫైర్ ఇంజన్ వాహనానికి ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బైక్ పై ఉన్న ఫాతిమా అనే మహిళ, ఆమె కుమారుడు ఇబ్రహీం, కూతురు మోహిక్ (16) తీవ్రంగా గాయపడ్డారు.

గాయాలతో తల్లీ కొడుకులు తాటిని తప్పించుకోగా, బాలిక మోహిక్ ఫైర్ ఇంజన్ వెనుక చక్రం కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, గాయపడిన ఫాతిమా, ఇబ్రహీంలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు





**సికింద్రాబాద్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్న తలసాని ఈ సందర్భంగా ఆనందోత్సాహాలతో దీపాలు వెలిగించారు. తనయుడు, మనువడు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా కాల్చి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. సికింద్రాబాద్, సనత్ నగర్ ప్రజల ప్రతి ఇంట్లో వెలుగులు నిండాలని, అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తలసాని ఇంటి పరిసరాల్లో పండుగ సందడి అలుముకుంది. స్థానికులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో పనులు పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ

- రూ. 20 లక్షల వ్యయంతో మరమతులు



**సికింద్రాబాద్, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** సీతాఫలమండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న మరమ్మత్తు పనులను కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసి ఏఈ కౌశిక్‌కి పలు సూచనలు చేస్తూ, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సామల హేమ మాట్లాడుతూ "దాదాపు 20 లక్షల వ్యయంతో టైల్స్, కలర్స్, కిచెన్ రూమ్‌లో మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకుని తక్కువ ఖర్చుతో శుభకార్యాలు చేసుకునేందుకు ఈ హాల్‌ను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నిర్మించారు. ఇప్పుడు అత్యాధునిక హంగులతో మరిన్ని మరమ్మతులు చేస్తున్నాము అని చెప్పారు. ఇదే తరాలో ఇందిరానగర్ రోడ్ నం.3లో వాటర్ లైన్ పై ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ పోల్ వల్ల స్థానికులకు ఇబ్బందిగా ఉందని తెలిసిన వెంటనే స్పందించిన ఆమె ఎలక్ట్రికల్ శాఖకు లేఖ ఇచ్చి, పోల్‌ను వేరే ప్రదేశానికి మార్చాలని ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసి ఏఈ కౌశిక్, డీఈ రంజిత్, స్థానిక నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**తలకొండపల్లి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల కేంద్రములోని పోలీసు స్టేషనులో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ పహిముద్దీన్ చిత్రపటానికి ఎస్‌ఐలు ఎ.శ్రీకాంత్,కె.శేఖర్ మరియు పోలీసు సిబ్బంది కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం పోలీసు సేవలను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హిమవంతరావు, కానిస్టేబుల్స్ మహేష్, జాషువా, వి.శ్రీనివాసులు, శ్రీనివాస్, రమేష్, కవిత, పద్మ తదితరులు ఉన్నారు.

# విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివి...

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్...
ఘనంగాపోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం..

జగిత్యాల ప్రతినిధి ,అక్టోబర్21 (ప్రజాజ్యోతి)..

పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ముఖ్య



అతిథిగా హాజరవగా, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ,ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు విలువ కట్టలేమని,పండగ వేళా అందరూ ఇంట్లో ఉంటే పోలీసులు మాత్రం విధి నిర్వహణలో ఉంటారని,విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సేవలు మరువలేనివని అన్నారు...శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని .ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.అనంతరం పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.

# డాక్టరేట్ పొందిన జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడి ని అభినందించిన జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్ , అక్టోబర్ 21,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మం. రాఘవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం, స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న డి.మల్లేష్ బొటనీ విభాగం లో ఇథనోమెడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన



చేసినందుకు గానుఉస్మానియావిశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము అభినందించారు .ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు

# అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- రెండు ట్రాక్టర్లు రెండు జెసిబిల పట్టివేత

మల్లాపూర్ అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:

అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మల్లాపూర్ ఎమ్మార్వో గుగ్గిళ్ళ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ శివారులో





మంగళవారం అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, రెండు జెసిబిలను పట్టుకున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లని, జెసిబిలను భద్రత నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జగిత్యాల రూరల్ , అక్టోబర్ 21, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావు పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించనివారు



వెంటనే పనులు ప్రారంభించాలని 2025 అక్టోబర్ 21 మంగళవారం రోజున సింగరావు పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడరు. లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం ఆలస్యం కాకుండా అధికారుల పర్యవేక్షణ కొనసాగించాలని,ప్రభుత్వం అందచేస్తున్న ఇసుకను లబ్ధిదారులు వినియోగం చేసుకోవాలని సూచించారు

# రోడ్డు పైనే చెత్త... పడకేసిన పారిశుద్ధ్యం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 21,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ రగా చేస్తుండగా దుర్గంధం వేద జల్లుతూ ఉండటం మూలంగా ప్రజలు ముక్కు ముసుక్కని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది అని నిత్యం అనేక వాహనాలు ప్రజలు పాత బస్టాండ్ కు ఆసుపత్రులకు ప్రయాణిస్తుంటారు ఇలా రోడ్డుపై పై చెత్త వేయడం మూలంగా



సమీపంలో గల స ఎల్జీ రామ్ లాడ్జింగ్ ఎదురుగా గల పార్క్ సందిలో మూల మలుపు వద్ద ప్రతి తౌజు రోజు రాత్రి 10 గంటలకు నుండి ఉదయం 8 గంటల వరకు చెత్త చెదారం ను చుట్టూ ప్రక్కల ప్రజలు రోడ్డు పై వేస్తూ వెళ్లుతున్నారు ఇలా చేయడం వలన పందుల బీభత్సం చేసి రోడ్డు పై చిందరవంద ప్రజలు వాపోతున్నారు.అలాగే ముఖ్యంగా ఆ మూల మలుపు వద్ద పూల దుకాణం దారుడు రోడ్డు పైకి వచ్చి ట్రాఫిక్ కు అంతరాయం కలిగి స్తున్నాడు అని ప్రజలు గుసగుసలాడుతు న్నారు.ఈ పూల దుకాణం వలన వచ్చి పోయే వాహనాల కు కనపడకుండా ఉండి యాక్సిడెంట్స్ అవుతున్నవి ఈ మార్గం నుండి రోడ్డంతా డంప్ యాడ్ మాదిరి తయారవు తుంది అధికారులు స్పందించి ఈ స్థలంలో ఒక చెత్త బాక్సులు మూడు కలిపి వచ్చే విధంగా తడి చెత్త. పొడి చెత్త ఇతర వస్తువులు వేయడానికి అనుకూలంగా మూలమలుపు గోడ ప్రక్కన బాక్సులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# " గల్ఫ్ "లో మరణించిన శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన .....

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి

లారెడ్డిపేట మండలంలోని గోల్లపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రీకాంత్ గౌడ్ ఉపాధి కోసం మస్కట్ వెళ్లి అకాల మరణం చెందిన విషయం పాఠకులకు తెలిసింది ఆకుల అంజాగౌడ్ వారి కుటుంబాన్నిమంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పరామర్శించారు,. శ్రీకాంత్ గౌడ్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని,అదేవిధంగా అతని పార్థివదేహం స్వగ్రామానికి తీసుకురావడానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేస్తూ ,ఆ కుటుంబానికి భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అందే సుభాష్, రమేష్ , తీగల ప్రకాష్ గౌడ్ అందే సురేష్, ఎండి జబ్బర్, తీగల జగదీష్ ఉన్నారు.



# మల్లయ్య కుటుంబాన్ని పరామర్శ

50 కిలోల బియ్యాన్ని అందజేత
మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండల లోని బండ లింగంపల్లి గ్రామానికి చెందిన బొమ్మిడి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయము తెలుసుకొని మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబానికి ఓదార్చి మనోధైర్యాన్ని పెంచుకోవాలని ధైర్యంగా ఉండాలని అన్నారు .వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, దేవయ్య ,గొల్లపల్లి లింగయ్య ,బందోక శ్రీనివాస్, బండ్ల మహేందర్ ,యాదగిరి ,గొల్లపల్లి రాజు ,సాగర్ ,శ్రీనివాసులు, చంద్రయ్య ,ఉత్తం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





# శబరిమల మహాపాదయాత్రికులకు ఎల్లారెడ్డిపేటలో ఘన స్వాగతం....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గత 62 రోజుల క్రితం ఎల్లారెడ్డిపేట నుంచి పాదయాత్ర గా వెళ్లిన శబరిమల యాత్రికులకు నారాయణస్వామి రాజు స్వామి లను శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో తన తోటి మిత్రులు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. యోగ క్షేమాలు తెలుసుకొని పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్చాలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి ,లక్ష్మారెడ్డి ,గన్న మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు

# భోజన పంపిణీకి అన్నపూర్ణ స్వచ్ఛంధ సంస్థ సహకారం

వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు నివాసి కనపర్తి గోపి మరణించగా, అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు అంతక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సహకారం అందించింది. బాధిత కుటుంబసభ్యులకు భోజనం సదుపాయం ఏర్పాటు చేయాలని ట్రస్టును సంప్రదించగా, స్పందించిన ట్రస్టు నిర్వాహకురాలు తోట లహరి సకాలంలో భోజనం పంపించారు. అనంతరం తోట లహరి మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే,




సంబంధిత వెక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని అన్నారు.



# శృంగేరి జగద్గురుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాదపూజ

వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):

వేములవాడ పట్టణానికి
ధర్మ విజయ యాత్రలో భాగంగా మంగళవారం విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేసిన స్వామి వారికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.
అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులు స్వామివారికి పాదపూజ నిర్వహించారు. స్వామి వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించారు.



# వీర్నపల్లి మండల*భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

వీర్నపల్లి , అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)

వీర్నపల్లి మండల కేంద్రంలో CITU అనుబంధ సంఘామైన భవన నిర్మాణం కార్మిక సంఘం సమావేశం మంగళవారం రోజుల సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ హాజరైనారు. నూతన కార్యవర్గం ఎన్నికలో అధ్యక్షులు,పొత్తూరి చిన్న రాజాం, కార్యదర్శి :– మాచర్ల రవి, కోశాధికారి :–నల్మెట శంకర్,ఉపాధ్యక్షులు న్యాత మోహన్ తుడుం రాజయ్య, గౌరవ సలహదారులు,కమిటిసభ్యులుగా గుర్రం రాజేశం మాలవత్ రమేష్, రామావత్ లింగం,కాముటం రాజు,నునవత్ గోపి,భూక్యా వెంకట్,మల్లారపు దేవయ్య,చంద్రయ్య,బుస రాజాం,గంగిపల్లి అంజయ్య,కట్కూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మల్లారపు అరుణ్ కుమార్ ప్రకటించారు సందర్భంగా మాట్లాడుతు...సంఘం బలోపేతం కోసం అందరం కృషి చెయ్యాలని అన్నారు కార్మికుల హక్కులకై పోరాటం చేస్తామని అన్నారు వెల్ఫేర్ బోర్డులో డబ్బులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నాయన్నారు కార్మికులు హక్కులు కలరస్తూన్నా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలా తిరును ఎండాకడుతూ కార్మికులు హక్కులు సాధిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గుంటుకు నరేందర్,ఇసంపెల్లి రాజేల్లయ్య,సభ్యులు దేవయ్య శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పర్వదినాన శివకేశవుల వైభవ యాత్ర

ముస్తాబాద్: అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు శివకేశవ స్వామివార్ల శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో కొబ్బరికా



యలతో స్వామివార్లకు భక్తితో నీరాజనం సమర్పించారు... హరీష్ పంతులు ఆశీర్వచనం అందించారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# 60 రోజులపాటు మహా పాదయాత్ర దిగ్విజయం

మండల అయ్యప్ప స్వామి భక్తులు

ముస్తాబాద్: అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి లు 60 రోజులపాటు మహా పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని దేవదేవుడు హరిహర పుత్రుడు, కరిమలవాసుడు, అయ్యప్ప స్వామిని దర్శించుకుని సోమవారం నాడు దీపావళి



పర్వదినాన నాడు ముస్తాబాద్ పట్టణ అయ్యప్ప స్వాములు విచ్చేయుచున్న సందర్భంగా మహా పాదయాత్ర అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం పలికేందుకు ఉదయం 8 గంటలకు రైతు వేదిక నుండి పాత బస్టాండ్ చౌరస్తా నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు డప్పు చప్పుళ్ల తో పూలమాలతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ ముందుకు బయలుదేరారు వారికి ఘనంగా స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు...

# పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చొప్పదండి, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామానికి చెందిన పిట్టల లచ్చయ్య (49) జీవితంపై విరక్తితో, మద్యం తాగిన మత్తులో, పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి



సోమవారం తెలిపారు. ఈనెల 16న పురుగుల మందు తాగిన లచ్చయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటినుండి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతుని భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అంబేద్కర్ "మాదిగ సంఘం "కార్యవర్గ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల లోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మాదిగ కుల సంఘము ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీలో అధ్యక్షుడిగా కోడిముంజ రాజు ఉపాధ్యక్షుడిగా జడల



మల్లయ్య ,కొత్తపెల్లి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా కోడి ముంజ దేవరాజ్ ,కార్యదర్శిగా సిరిసిల్ల దేవయ్య ,కోశాధికారిగా కొత్తపెల్లి నరసింహులు ,కార్యవర్గ సభ్యులుగా కుంట నరసయ్య ,కొత్తపెల్లి దేవయ్య ,శంకర్ కోడి ముంజ దేవయ్య, జూలపల్లి లక్ష్మణ్, కుల సభ్యులు ఎన్నికలు నిర్వహించారు అనంతరము అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంఘంలోని ఆర్థికంగా దిగువను న్న వారికి ప్రభుత్వ సహాయాన్ని పథకాలను వివరించి సంఘం సభ్యుల ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం ఆత్మీయ సన్మానం జరిపారు.

## సింగరేణి కాలనీలో పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జి.ఎం షాలెం రాజు.

సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణం పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు జి.ఎం మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక గా సింగరేణి కుటుంబ సభ్యులు అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, కాలనీలో ఒక పండుగ వాతావరణం నెలకొందని,



కాలనీ కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం కాలనీ కుటుంబ సభ్యులు జిఎం శాలెం రాజు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రహల్లాద్, నరసింహారావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్, మేనేజర్లు రాజేశ్వరరావు, రామకృష్ణ,కళ్యాణ్ రామ్, సివిల్ ఇంజనీర్ రవి కుమార్ ఇతర ముఖ్య అధికారులు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్,సత్తుపల్లి ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రెటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్,ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు రామారావు, నాగేశ్వరరావు,బాలాజీ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నరసింహారావు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు,కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఐఎన్టీయూసీ బృందం.

సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణం పీ.వీ.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించే కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన పనులను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయూసీ బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి



చేయాలని,అదేవిధంగా కాలనీలో ఇండోర్ స్టేడియం , స్విమ్మింగ్ పూల్,ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ వివిధ మౌలిక సదుపాయాలను కల్పించాలని ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, సెంట్రల్ కమిటీ నాయకులు మల్లారపు కొమరయ్య, రామారావు(ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి)బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసీ ) నాగేశ్వరరావు,(ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి), సత్తార్ ( ఫిట్ సెక్రటరీ , ఏరియా వర్క్ షాప్ ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్,నాయకులు మురళి,మోసిన్,షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్ లో పోలీసు అమర వీరుల దినోత్సవము.

సత్తుపల్లి అక్టోబర్21(ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం మంగళవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పెదబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధి




నిర్వహణలో అశువులు బాసిన వారికి పులమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరము స్మృతి పరేడ్ ద్వారా పోలీసు అమర వీరులకు గౌరవ వందనాన్ని సమర్పించారు. కమాండెంట్ మాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తు దేశంకోసం, సమాజంకోసం అమరులైన వారి స్మరిస్తూ వారి జ్ఞపికంగా అక్టోబర్-21 నాడు వారికి శ్రద్ధాంజలి ఘటించడం గౌరవ కార్యక్రమము అని వివరించారు. అదేవిదంగా సంఘ విద్రోహులను ఎదుర్కొనేందుకు వారినుండి సమాజాన్ని కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి అంజయ్య,ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హోం గార్డ్స్ పాల్గొని నివాళులు అర్పించినారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

ఈనెల 25 తో ముగియనున్న సర్వే

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని కలెక్టర్ తెలిపారు,.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింద న్నారు, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాలని కలెక్టర్ తెలిపారు

# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విపత్కర సమయాల్లో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే
- పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సహకారం మరువలేనిది
- ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలి
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్ధ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్క



చేయకుండా విధులు నిర్వహించిన పోలీసు అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని అన్నారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పని తీరులో పోలీస్ సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భూ సేకరణ,ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, శాంతియుతంగా వేడుకలు జరగాలన్నా కూడా ప్రతి ఒక్క అంశంలో పోలీస్ సహకారం అవసరమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా యంత్రాంగానికి పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు.దీపావళి,హోళీ, వినాయక నిమజ్జనం వంటి అనేక పండుగలు ప్రశాంతంగా జరుపు కోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, కృతజ్ఞతగా ఉండాలని, కానిస్టేబుల్ నుంచి డీజీపి వరకు నేర నియంత్రణ కోసం పాటు పడుతారని అన్నారు.ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే 100 కు ఫోన్ చేస్తారని, అన్ని విపత్కర సమయాలలో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే నని, 24 గంటల పాటు డ్యూటీలో ఉంటారని అన్నారు.పోలీసులు ప్రతిరోజు కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మన కోసం విధులు నిర్వహిస్తున్నారని,అటువంటి వారిపట్ల మనం నిరంతరం గౌరవ భావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 లద్దాక్ ప్రాంతంలో దేశ సరిహద్దు కాపాడటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి మరణించారని, విధులలో ఉండి మరణించిన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా మనం నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.గత సంవత్సర కాలంగా భారత దేశ వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు 191 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి పోలీసు వ్యక్తికి దేశం మొదటి ప్రాధాన్యతగా ఉండాలని అన్నారు.డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫామ్ చాలా పెద్ద బాధ్యత అని, ప్రతి రోజు క్రిమినల్స్ తో పోరాటం, చాలా కష్టాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పకడ్బందీగా ఉండాలంటే పోలీసులు సరిగ్గా పని చేయాలని అన్నారు. పోలీసులు సరిగ్గా పనిచేస్తున్నారు అంటే దానికి వారి కుటుంబాలు కూడా చాలా సహకరిస్తున్నాయని తెలిపారు.అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, అటవీశాఖ అధికారి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించగా, పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు ప్రసాద రావు, రామానుజం,పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరేమోఇందిరమ్మ ఇండ్లకు ఉపయోగించేది వేరే పనులకు.

- రాత్రి పగలు తేడా లేకుండా మట్టి తోలకాలు..
- సీతారామ కాలువ మట్టి తరలింపు ఆందోళనలో రైతులు.
- పోలీసులను చూసి జెసిబి తాళం కాల్వలోకి విసిరిన వైనం.

జూలూరుపాడు అక్టోబర్ 21 ప్రజా జ్యోతి.

మండల వ్యాప్తంగా గత కొంతకాలంగా అక్రమ మట్టితోలకాలు జరుగుతున్నాయి అయితే కొంతమంది ఏ రోజు పార్టీలో తిరగనివాళ్లు అధికార పార్టీ అంటూ చెప్పుకొని మట్టి వ్యాపారాన్ని సాగిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్న చందంగ వ్యాపారం సాగిస్తున్నారు అయితే మట్టి ఏదైనా గుట్ట నుండో పొలం నుండో తరలిస్తారు కానీ వీరు పని ఇంకా సులువు చేసుకోవడానికి సీతారామ కాలువ మట్టిని తోడేస్తున్నారు. అయితే పేరు ఇందిరమ్మ ఇండ్లకు కానీ వీరు మట్టిని అవసరాల కోసం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు అయితే ప్రజాప్రతినిధుల వద్ద మాత్రం ఇందిరమ్మ ఇండ్లకు మట్టి అని చెప్పి రావడం వారిని బదనాం చేస్తున్నారు అయితే ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్నారు స్థానికులు అయితే ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభమై స్లాబ్ లెవల్ వచ్చిన తర్వాత కూడా ఇందిరమ్మ ఇండ్లకు మట్టి ఇప్పుడు అవసరం ఉందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి అయితే అధికారులు వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది మట్టి తోలకాల వద్దకు వెళితే మేము ఎమ్మెల్యే మనుషులమంటూ చెప్పడం అధికారులు చేసేదేమీ లేక విను తిరగాల్సి వస్తోంది . అయితే కొందరు సీతారామ కాలువ మట్టిని తోలుతున్నలవ మట్టి కాలువ పక్క నుండి తొలగించడం వల్ల దిగువ భాగాన ఉన్న రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తది ఏమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అకాల వర్షాలు వరదల వల్ల కాలువ





నీరు పొంగి పంట పొలాల్లోకి వస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కానీ అక్రమార్కులు మాత్రం ఇవేమీ పట్టకుండా రాత్రి పగలు తేడా లేకుండా కాలువ మట్టిని ఇందిరమ్మ ఇండ్లు పేరు చెప్పి విక్రయాలు చేసుకొని డబ్బులు సంపాదిస్తున్నారు మరోపక్క అధికార పార్టీ వాళ్ళం అని విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు చెప్పటంతో అక్కడికి వెళ్లి ఒక జెసిబి ని రెండు ట్రాక్టర్లను అడ్డుకొని తీసుకువస్తుండగా జెసిబి ఓనర్ బండి రిపేర్ వచ్చినట్లు సృష్టించి జెసిబి తాళంను సీతారామ కాలంలో పడవేసినాడు అక్కడ కొంత సేపుపోలీసులకి మరియు జెసిబి యజమానికి వాగ్వాదం జరిగింది సీతారామకాలువ మట్టి కాలువ పక్క నుండి తొలగించడం వల్ల దిగువ భాగాన ఉన్న రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తది ఏమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అకాల వర్షాలు వరదల వల్ల కాలువ నీరు పొంగి పంట పొలాల్లోకి వస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చెప్పుకోవడం జరుగుతుంది అయితే నిజంగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరం ఉంటే సంబంధిత అధికారులు వారికి కూపన్ లాంటిది ఇస్తే బాగుంటుందనేది చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అలా కూపన్లు ఇస్తే అక్రమార్కులకు చెక్ పెట్టవచ్చు అనేది మరికొందరి వాదన.a

## యువత క్రీడారంగంలో రాణించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

పినపాక మండలం, జానంపేట పంచాయతీలో మంగళవారం రోజున స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో జానంపేట పంచాయతీ పరిధిలో గల ముకుందాపురం, దుబ్బ గుంపు, జానంపేట ఎస్సీ కాలనీ, జానంపేట కొత్త గుంపు గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్టు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, దాట్ల రాజేష్ మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని క్రీడా స్పోర్ట్స్ తో స్నేహభావం మెరుగుపడుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. యువత మంచిగా ప్రాక్టీస్ చేసి ఇకముందు జానంపేట పంచాయతీ పరిధిలో నిర్వహించు వాలీబాల్ టోర్నమెంట్లో మన పంచాయతీ టీములు పాల్గొని టోర్నమెంట్లో విజయం సాధించి



మన పంచాయతీకి, మీకు క్రీడా సామాగ్రి అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యక్షతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానంపేట యువత తదితరులు పాల్గొన్నారు

## ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి

సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాల లో విస్తృతంగా పర్యటించారు.

ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు, ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు వాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో మాట్లాడిన అనంతరం వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు. కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను





కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్ను పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు , మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు. ఈ విధంగా తయారైన బయోచార్ను గోమూత్రం , గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు., గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తు ఫారాల సేకరణ

వేంసూరు :అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి )

మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వేంసూరు మండలంకు గాను చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు,పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు,పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, మొక్కజొన్న షెల్లర్లు, గడ్డి కట్టలుకట్టె యంత్రం (Straw baler) రాయితీ మీద కేటాయించడం జరిగుతుంది దీనికి గాను ఈనెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.వేంసూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న, సన్నకారు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు(5ఎకరాలు పైన ఉన్న రైతులు) 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం ఆధార్ కార్డు ప్రతి పట్టాదారు పాస్ బుక్కు ప్రతి రైతు యొక్క ఫోటోలు తీసులోని మీ దగ్గరలోని AEO లను కాని AOను కాని సంప్రదించగలరని పి. రామమోహన్ అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు

## ధ్వంసమైన రహదారుల పై బీఆర్ఎస్ డిజిటల్ క్యాంపెయిన్

జూలూరుపాడు అక్టోబర్ 21 ప్రజా జ్యోతి

జిల్లాలో ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగూడెం – ఖమ్మం మార్గంలోని జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా వద్ద ధ్వంసమైన ప్రధాన



రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ ధ్వంసమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

## నూతన తాసిల్దార్ మర్యాద పూర్వకంగా కలసిన బీ ఆర్ ఎస్ నేతలు

ఆళ్ళపల్లి.అక్టోబర్21.ప్రజాజ్యోతి

మంగళవారం ఆళ్ళపల్లి మండల బి.అర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ అధ్యక్షులు కొమరం



నరసింహారావు , మాజీ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి , మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంతు మాజీ సర్పంచ్ లు కొమరం నరసింహారావు , కోపరేటివ్ చైర్మెన్ గొగ్గేల రామయ్య , డైరెక్టర్ సాంబశివరావు , మండల నాయకులు కొమరం వెంకట్ , కల్తి నాగేష్ , ప్రధాన కార్యదర్శి బాబా, కిషోర్ , మాజీ వార్డు సభ్యులు ఖయ్యుం, నరేడ్ల ప్రవీణ్ , గొగ్గేల లక్ష్మయ , గొగ్గేల లక్ష్మయ్య , పూనెం కృష్ణ , న్యూడెమోక్రసీ పార్టీ కొమరం సత్యం , తాటి నాగేశ్వరావు , చిట్టి మల్ల బాబు , తదితరులు

## పేలిన ప్రెషర్ కుక్కర్

చర్ల, అక్టోబర్ 21: (ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లోని అన్నపూర్ణ హోటల్లో కుక్కర్ పేలిన ఘటన చోటుచేసుకుంది . అన్నపూర్ణ హోటల్ యజమాని శ్రీను తన హోటల్ పనుల నిమిత్తం కుక్కర్ ని గ్యాస్ స్టవ్ మీద పెట్టి తన పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుక్కర్ పేలింది ఆ పేలుడు ధాటికి ఆ హోటల్లోని పైన ఉన్న రేకులు విరిగి క్రింద కిపడ్డాయి పక్కనున్న సామాను స్టవ్ ధ్వంసం అయ్యాయి. కుక్కర్ పేలే సమయంలో పక్కనే ఉన్న హోటల్



యజమాని శీను ఆ శబ్దం ఒక్కసారిగా విని షాక్ కి గురయ్యాడు . కుక్కర్ పేలిన ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కుక్కర్ ని వినియోగించే వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వచ్చిన వారు తెలియచేసారు .

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్

నడిగూడెం, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి: ఈ నెల 25న హుజూర్ నగర్ పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను



నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు చింతలపాటి వాణి, విజయ నాయక్ లతో కలిసి మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంత నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాబ్ మేళా పై మండలములోని ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేయాలని జిపిఓ లకు సూచించారు. 150 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలరావు,పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### ఈనెల 25 తో ముగియనున్న సర్వే

కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు




పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్బంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.




# ఆయన రూటే సపరేటు

**పొన్న ప్రాథమికోన్నత పాఠశా లలో ప్రధానోపాధ్యాయుని అ వినీతి బాగోతం**

**బ్లాక్ మార్కెట్ కు పిల్లల బి య్యం**

**నోటుబుక్కులు మాయం**

**స్కావెంజర్ వేతనము స్వా హా**

**ఈ ప్రధానోపాధ్యాయుడు మా కొద్దు.. గ్రామస్తులు, విద్యార్థులు**

**జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు**

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, (ప్రజా జ్యోతి): ఆయన ఒక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, ఆయన రూ టే సపరేటు. విద్యార్థులకు, పి ల్లలకు విద్యా బుద్ధులు నేర్పిం చి మంచి బావి బారత పౌరు లుగా తీర్చి దిద్దేవారు. కానీ ఆ యన అలా చేయడం లేదు. అవినీతి అక్రమాలు నేరుపు తున్నారు. అవినీతి అక్రమాలు ఎలా చేయాలో నేరుగా విద్యా ర్థులకు చేసి చూపిస్తున్నారు. విద్యా బోధన పక్కన బెట్టి అ వినీతి అక్రమాలు బోధి స్తున్నారు. ఆయన అవినీతి అక్రమా లు చూసి తోటి ఉపాధ్యాయు లు, గ్రామస్తులు విస్తు పోయారు.ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పొన్నగ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఓ ప్ర ధానోపాధ్యాయిని అవినీతి అ క్రమాలు వెలుగులోకి వచ్చా యి. అంతా నా ఇష్టం అన్నట్లు గా వ్యవహరిస్తున్నారు.ఈ ప్ర దానోపాధ్యాయుని అవినీతి అ క్రమాల వల్ల గ్రామస్తులు, చివ రికి ఆ పాఠశాలలో చదు వుతు న్న విద్యార్థులు, గ్రామస్తులు, చివరికి తోటి ఉపాధ్యాయులు కూడా విసుగెత్తారు. గత కొంత కాలం నుంచి పొన్న గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో అవి నీతి అక్రమాలు పెద్ద ఎత్తున జ రుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత కూడా స్ప ష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రదానో పాద్యాయుడు మాకొద్దు బాబో య్ అనే స్థాయికి చేరుకుంది. గుట్టు చప్పుడు కాకుండా ప్ర ధానోపా ధ్యాయుడు పిల్లలు తినే బియ్యం నుంచి స్కావెం జర్ కు చెల్లించాల్సిన వేతనం వరకు మాయం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఆ ప్రధానోపాధ్యాయుడు



అవి నీతి అక్రమాలకు పాల్పడుతూ పాఠశాలకే చెడ్డ పేరు తెచ్చి పె డుతున్నారు. బియ్యం అక్ర మంగా బ్లాక్ మార్కెట్ కు తర లిస్తుండగా గ్రామస్తులు పట్టు కొని ఆరా తీయడంతో ఈ తన చేస్తున్న అవినీతి అక్రమాలన్నీ వెలు గులోకి వచ్చాయి. దీనికి సం బంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పొన్న ప్రాథమిక పా ఠశాలలో ఒకటవ తరగతి నుం చి ఏడవ తరగతి వరకు విద్యా ర్థులు దాదాపు 65 మంది చదు వుకుంటున్నారు. 4 గురు ఉపా ధ్యాయులు కూడా ఉన్నారు. వీరికి మధ్యాహ్న భోజనం ప్రతి రోజు ఇవ్వాల్సిన బియ్యంను మిగిలిచ్చుకుంటూ ప్రతినెల బ్లా క్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవ ల దాదాపు ఒక క్వింటాల్ బి య్యము బ్లాక్ మార్కెట్ కు త రలిస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నట్లు గ్రామస్తులు తెలి పారు. ఆ బియ్యం పట్టుకుని ప్రధానోపాధ్యాయుడిని నిలదీ యగా ఆయన ఇతర పాఠశా లకు తీసుకువెళుతున్నానని తమను పక్కదో పట్టించారని పేర్కొన్నారు. ఈ బియ్యం అక్ర మ రవాణాపై మండల, జిల్లా అధికారులకు కూడా సమాచా రం చేరవేసినట్లు తెలిపారు. బి య్యంతో పాటుగా పిల్లలకు రా యడానికి వచ్చిన నోటుబుక్కు లను సైతం బ్లాక్ మార్కెట్ లో విక్రయించినట్లు గ్రామస్తులు తె లిపారు. ఇదిలా ఉండగా ఆ పాఠశాలలో గత 20 సంవత్స రాలుగా పనిచేస్తున్న స్కావెంజ ర్ చౌహాన్ మనోహర్ కు చెంది న నెల సరి వేతనం కూడా నొ క్కేశాడని గ్రామస్తులు తెలిపా రు. చాలీచాలని వేతనంతో కా లం వెళ్లదీస్తున్న ఆ స్కావేంజ ర్ లకు ప్రభుత్వం ఇటీవలే వేత నాలు పెంచింది. 12 వేల రూ పాయలు స్కావెంజర్లకు వే తనం ప్రకటించింది. ఈ నేప థ్యం లో ఆ స్కా వెంజర్ కు ప్రతీ నెలా రూ 12 వేలు చెల్లిం చాల్సిన వేతనం నుండి గత సంవత్సరకాలంగా ఈ ప్రధానో పాధ్యాయుడు సూర్య ప్రకాష్ దిగమింగుతున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. ప్రతీ నెలా స్కావేంజర్ మనోహర్ కు కే వలం మూడు వేలు ఇచ్చి మిగ తా సొమ్ము డబ్బులు కాజే శా డని చెప్పారు. ఈ బియ్యం ప ట్టుకోవడంతో ఆ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడి అవినీతి అక్రమాలన్నీ వెలుగు లోకి వచ్చినట్లు గ్రామస్తులు తె లిపారు. పాఠశాలలో పని చేసే స్కేవెంజర్ కు కేవలం ప్ర తినెల 3000 వేతనం ఇస్తూ మిగతా డబ్బునంతా ప్రధానో పాధ్యా యుడు కాజేసిన్నట్లు వెలుగు లోకి వచ్చిందని గ్రామస్తులు చె ప్పారు. గ్రామస్తులంతా సమా వేశం ఏర్పాటు చేసి ఈ ప్రధానో పాధ్యాయుడు చేసిన అవినీతి అక్రమాల చిట్టావిప్పగా దాదా పు స్కావెంజర్ కు చెందిన దా దాపు 65000 వేతనం డబ్బు దిగమింగినట్లు వెలుగు లోకి వచ్చిందని గ్రామస్తులు తెలిపా రు. ఈ అవినీతి పై నిలదీయ గా ఈ డబ్బులను వెంటనే చె ల్లించాలని లేదంటే పోలీసుల కు అప్పగిస్తామని గ్రామస్తులు భయపెట్టించడంతో వెంటనే కాజేసిన విషయం ఒప్పుకొని వెంటనే చెక్కు రాసి ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ వి షయం మండల విద్యా అధికా రితో పాటు జిల్లా అధికారులకు కూడా సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా బియ్యం పట్టుకున్న రోజు విద్యార్థులంతా ఆందోళ నకు దిగారు. ఈ ప్రధానోపా ధ్యాయుడు మా కొద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. అంతేకాదు పాఠశాల ఎదు ట ధర్నాకు దిగారు. గతంలో ఈ పాఠశాలలో 120 మంది వి ద్యార్థుల సంఖ్య ఉండగా ఈ ప్రధానోపాధ్యాయుడి వ్యవహా ర శైలి వల్ల కేవలం 60 మంది విద్యార్థులకు దిగజారిందని, ఉపాధ్యాయులు కూడా ఇక్క డి నుండి బదిలీ పై వెళ్లి పోతు న్నారని గ్రామస్తులు చెప్పారు. ఈ పాఠశాలలో చదువుల పట్ల శ్రద్ధ



వహించడం లేదని, ప్రధా నోపాధ్యాయుడు అవినీతికే ప్రాధాన్యతను ఇస్తున్నారని పే ర్కొన్నారు. ఈ ప్రధా నోపాధ్యా యుడిని ఇక్కడి నుండి తక్షణ మే బదిలీ చేయాలని, అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచా రణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని గ్రామస్తుల తో పా టు విద్యార్థులు కూడా డిమాం డ్ చేశారు. ఈ ప్రధానోపాధ్యా యుడు ఇక్కడ నే ఉంచితే తా ము పాఠశాలకు వెళ్ళమని, తామంతా ఇతర పా ఠశాలల కు వెళ్లిపోతామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ పాఠశాల లో విద్యాబోధన పూర్తిగా కుం టు పడుతోందని, ఉపాధ్యా యులు అవసరం ఉన్నప్పటికీ ఇతర చోట్లకు డిప్టేషన్ పై పం పిస్తున్నారని, దీంతో సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఈ పాఠశాలకు చెందిన ప్రధానో పాధ్యాయుడు సూర్య ప్రకాష్ ను ఇక్కడి నుండి బదిలీ చే యాలని వారు డిమాండ్ చేశా రు. లేనట్లయితే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని గ్రామస్తు లు తెలిపారు.

**విచారణ జరుపుతున్నాం: మండల విద్యాధికారి సునీల్**

పొన్న గ్రామానికి చెందిన ప్రా థమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సూర్య ప్రకాష్ పై అవినీతి అక్రమాలు ఆరోపణ లు వచ్చిన విషయం వాస్తవమేనని మండల విద్యాధికారి సునీల్ కుమార్ తెలిపారు. ఇ టీవల పిల్లలు తిని బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న విషయం కూడా తమ దృష్టికి వచ్చిందని, స్కావెంజర్ కు చెం దిన వేతనం కూడా కాజేసిన ట్లు తమకు గ్రామస్తులు ఫిర్యా దులు చేశారని, ఆయన అవినీ తి అక్రమాలపై విచారణ జరు పుతున్నామని జిల్లా అధికారు లకు కూడా నివేదించామని తెలిపారు. ఈ ప్రధానోపాధ్యా యులు చేస్తున్న అవినీతి అక్ర మాలపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా జిల్లా అధికారులకు కూడా నివేదించినట్లు తెలిపా రు. ఈ ప్రధానోపాధ్యాయుని పై చర్యలు తీసుకొని విద్యార్థుల కు న్యాయం చేస్తామని ఆయ న చెప్పారు.

**కలెక్టర్ , డిఇఓ లకు ఫిర్యాదు:**

పొన్న ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్ జరుపుతున్న అవినీతి అక్రమాలపై ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి, ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తాకు మంగళవారం గ్రామ స్తులు ఫిర్యాదు చేశారు. ఈ ప్ర ధానోపాధ్యా యుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిరి కొం డ మండలంలోని రాయ గూడ గ్రామంలో జరిగిన గిరిజన దం డారి ఉత్సవాలకు హాజరైన జి ల్లా కలెక్టర్,( పిఓ ఐటిడిఏ) డి ఈఓ కు లిఖితపూర్వకంగా ఫి ర్యాదు చేసి అవినీతి అక్రమా లపై వివరించారు.

## అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,

కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను



కొనసాగిద్దాం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ . జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ .
కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. "అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది" అని చెప్పారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో



పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది %-% అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు %-% అమరులయ్యారని ఎస్పీ తెలిపారు. విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం ౹ ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం కోసం స్టార్ కాంపెయినర్లు

మొదటిపేజీ తరువాయి..

పార్టీ తరపున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా



దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad
(Sponsored by Surabhi Educational Society)
(Regd: 3819, Estd:1990)

ADMISSION NOTIFICATION FOR A.Y 2025-26
B.PHARMACY CATEGORY-B SEATS(30% Seats)
Eligible candidates can apply for management seats in person by paying application fee of Rs.600/- from office. Last date for submission of filled application form is 27/10/2025.

Contact Nos: 8179054347, 9246918821
www.sdrcpedu.org

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967